సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గురువారం | 23 నవంబర్ 2023 | విజయవాడ

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

సంపుటి 17 | సంచిక 32
| పేజీలు 10+12 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం శుక్ల ఏకాదశి రా.8.20, ఉత్తరాభాద్ర సా.5.24 వర్జ్యం. తె.4.42 నుంచి
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం ఉ.9.52 నుంచి 10.37 వరకు తిరిగి మ.2.21 నుంచి 3.06 వరకు

## గెహ్లాట్ ఎప్పటికీ
# సిఎం కాలేరు

● అసలు కాంగ్రెస్ ప్రభుత్వమే రాదు ● ప్రధాని మోడీ జోస్యం ● రాజస్థాన్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల వర్షం ● యువత కలలను కల్లలు చేసిన ప్రభుత్వం ● ప్రభుత్వ నియామకాల్లో 'స్కామ్‌లు' ● దుంగార్‌పూర్ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగం


6 లో

రాజస్థాన్‌లోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం తీవ్ర స్థాయిలో విమర్శల వర్షం కురిపించారు. రాష్ట్రంలో అశోక్ గెహ్లాట్ సారథ్యంలో ప్రభుత్వం ఇప్పుడే కాదు మరి ఎన్నడూ ఏర్పాటు కాదని మోడీ జోస్యం చెప్పారు. దుంగార్‌పూర్ జిల్లాలోని సగ్వారా ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, 'మావ్‌జీ మహారాజ్ ఆశీస్సులు తీసుకున్న తరువాత నేను ధైర్యంగా ఒక జోస్యం చెబుతున్నాను. ఈ పవిత్ర భూమి శక్తి వల్ల నా మనస్సుకు ఈ భావన వచ్చింది. మావ్‌జీ మహారాజ్ నుంచి క్షమాపణలు కోరడం ద్వారా ఈ సాహసం చేస్తున్నాను. నేను చెబుతున్నది రాజస్థాన్ ప్రజలు రాసుకోవాలి. అశోక్ గెహ్లాట్ ప్రభుత్వం ఇక ఎన్నటికీ రాజస్థాన్‌లో ఏర్పాటు కాదన్నది నా జోస్యం' అని పేర్కొన్నారు. పేపర్ లీక్ అంశంపై గెహ్లాట్ ప్రభుత్వాన్ని మోడీ దుయ్యబట్టారు. ప్రభుత్వ దారుణ విద్యా విధానాల కారణంగా యువత కలలు కల్లలయ్యాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వ నియామకాలు అన్నిటిలో 'కుంభకోణాలకు' రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతున్నదని కూడా మోడీ ఆరోపించారు.

# పుట్టపర్తిలో రాష్ట్రపతి ముర్ము

● సత్య సాయిబాబా సేవలు అందరికీ ఆదర్శనీయం ● ఘనంగా సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ 42వ స్నాతకోత్సవం ● ముఖ్య, గౌరవ అతిథులుగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరు ● 98వ బాబా జయంతి వేడుకల్లో భాగంగా పుట్టపర్తి పర్యటన

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సత్యసాయి జిల్లాలో పర్యటించారు. ఢిల్లీ నుంచి పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న ద్రౌపది ముర్ము అక్కడి నుంచి రోడ్డు మార్గంలో సత్యసాయి ఆశ్రమం వద్దకు వెళ్లారు.


2 లో

## రెండో రోజు లాభాల్లో మార్కెట్లు


5 లో

● మధ్యాహ్నం భారీగా పతనమై చివర్లో పుంజుకున్న మార్కెట్లు ● 92 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ ● 28 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

## కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ఓకే

● ప్రతిగా 50 మంది బందీల విడుదల ● ఇజ్రాయెల్, హమాస్ మధ్య కుదిరిన ఒప్పందం ● 4 రోజులు యుద్ధానికి విరామం ప్రకటించనున్న నెతన్యాహు ● రిలీఫ్ మెటీరియల్‌తో వచ్చిన ట్రక్కులకు గాజాలోకి అనుమతి


6 లో

## వివాదంలో బ్రిటన్ ప్రధాని సునాక్

● తెరపైకి కరోనా నాటి వ్యాఖ్యలు ● లాక్‌డౌన్ విధించడం కంటే కొంత మందిని చనిపోనివ్వడమే మంచిదని వ్యాఖ్యానించారని రిపోర్టులు ● రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న సునాక్ వ్యాఖ్యలు ● బోరిస్ జాన్సన్ సీనియర్ సలహాదారు చెప్పాడని పేర్కొన్న మాజీ చీఫ్ సైంటిఫిక్ అడ్వైజర్


6 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## జగన్ బెయిల్ రద్దు పిటిషన్‌పై
# సుప్రీం విచారణ

● సీబీఐ దర్యాప్తు ఆలస్యంపై రఘురాజు పిటిషన్ ● సీబీఐ, జగన్, ప్రతివాదులకు నోటీసులు పంపిన సుప్రీం కోర్టు ● పిటిషన్‌పై రేపు విచారణ జరపనున్న సుప్రీం

అక్రమాస్తుల కేసులో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బెయిల్‌పై ఉన్న సంగతి విదితమే. ఈ నేపథ్యంలో సీబీఐ దర్యాప్తు ఆలస్యం అవుతోందని పేర్కొంటూ వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణరాజు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. విచారణను త్వరగా పూర్తి చేసేలా సీబీఐని, సీబీఐ కోర్టును ఆదేశించాలని రఘురాజు తన పిటిషన్‌లో సుప్రీం కోర్టును కోరారు.


2 లో

## చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై
# నేడు విచారణ

● ఇసుక స్కామ్ కేసులో ఏ2 గా చంద్రబాబు ● ముందస్తు బెయిల్ ఇచ్చిన న్యాయస్థానం ● రాజకీయంగా తనను దెబ్బ తీసేందుకేనని చంద్రబాబు వాదన

మద్యం, ఇసుక కేసుల్లో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఇరువైపుల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం కేసుల విచారణను వాయిదా వేసింది. మద్యం కేసులో చంద్రబాబు, కొల్లు రవీంద్ర ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణను గురువారానికి వాయిదా వేసింది.


2 లో

## అంతా ఇంతే!




ఆయన వెళ్లారు ఈయన వస్తారేమో గది రెడీ చేయనా సార్

## డ్రగ్స్ అడ్డాలుగా
# మెడికల్ కాలేజీలు

● ఏపీలో పరిస్థితి ఘోరం ● మెడికోల దాడులు చూశాక భయమేస్తోంది ● ఒంగోలు మెడికల్ కాలేజ్‌లో గంజాయి బ్యాచుల దాడులూ ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ● విశాఖలో జరిగిన స్కూలు పిల్లల ఆటో ప్రమాదంపైనా స్పందన


2 లో

ఒంగోలు మెడికల్ కాలేజీలో జరిగిన గంజాయి బ్యాచ్ దాడులపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పందించారు. ప్రజల ఆరోగ్యాలు కాపాడే బావి డాక్టర్లు గంజాయికి బానిసలై ఉన్మాదులుగా మారి కొట్టుకుని ఆసుపత్రిలో పేషెంట్లు అయ్యారని వ్యాఖ్యానించారు. మెడికల్ కాలేజీలు డ్రగ్స్ అడ్డాలుగా మారాయని, కర్నూలు, ఒంగోలు మెడికల్ కాలేజీలలో గంజాయి బ్యాచ్‌ల దాడులతో ఈ విషయం స్పష్టమైందని అన్నారు. మత్తుకి బానిసైన కొంతమంది మెడికోల హింసాత్మక ప్రవర్తన చూశాక రాష్ట్రంలో పరిస్థితిపై భయమేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. స్కూల్లో విద్యార్థులు గంజాయికి బానిసవ్వడం యువగళం పాదయాత్రలో చూశానని ప్రస్తావించారు. మరోవైపు విశాఖలో జరిగిన స్కూలు పిల్లల ఆటో ప్రమాదం తనను షాక్ కు గురిచేసిందని నారా లోకేష్ పేర్కొన్నారు. తన గుండెను పిండేసిందన్నారు. పసి బిడ్డలకు ఏమీ కాకూడదని.. తిరిగి ఆడుతూ పాడుతూ స్కూలుకు వెళ్లే రోజు త్వరగా రావాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ధైర్యంగా ఉండాలని తల్లిదండ్రులను కోరుతున్నానని నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖలోని సంఘం శరత్ వద్ద స్కూలు పిల్లలను తీసుకెళుతున్న ఆటోను లారీ ఢీకొట్టింది. స్కూలు పిల్లలతో వెళ్తున్న ఆటోను లారీ ఢీ కొట్టింది.

## బీసీలకు మరింత
# సంక్షేమం

● సామాజిక న్యాయంలో సీఎం జగన్ దేశానికే ఆదర్శం ● చంద్రబాబు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు ● బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

సిఎం జగన్ కుల గణన నిర్ణయం హర్షణీయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృాఎష్ణయ్య అన్నారు. బుధవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడుతూ దేశమంతా సీఎం జగన్ నిర్ణయాలను మెచ్చుకుంటున్నారని, రానున్న రోజుల్లో ఇంకా మరింత సంక్షేమం బీసీలకు అందుతుందన్నారు. చరిత్రలో సీఎం జగన్ పేరు చిరస్థాయిగా ఉంటుంది.


2 లో



# పొన్నవోలు తీరు న్యాయవృత్తికే కళంకం : వర్ల రామయ్య

అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి తీరుపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన తీరు న్యాయవ్యవస్థకే కళంకమని తాజా మీడియా సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అడ్వకేట్ జనరల్ కూడా ఇంత బహిరంగంగా ప్రెస్‌మీట్లు పెట్టి న్యాయస్థానాన్ని నిందించలేదు. తనకీ పదవి ఇచ్చిన జగన్ కళ్లల్లో ఆనందం చూడాలని పొన్నవోలు తన పరిధి దాటి మాట్లాడుతున్నారు. తీర్పు ఇచ్చిన హైకోర్టు న్యాయమూర్తులను ఏకవచనంతో సంబోధించడం పొన్నవోలు అహంకారానికి నిదర్శనం. స్కిల్ కేసులో నిధులు దారి మళ్లినట్టు సాక్ష్యాలు లేవని న్యాయమూర్తి అంటే.. ఆయనను నిందించే వ్యాఖ్యలు చేయడం సబబా? పొన్నవోలు లక్ష్యం న్యాయం, సత్యం, ధర్మం కాదు.. చంద్రబాబుకి శిక్ష పడేలా చేయడమే అతడి ఏకైక లక్ష్యం. పొన్నవోలుకు దమ్ముంటే స్కిల్ కేసులో సీక్రెట్ అకౌంట్స్‌కు డబ్బులు దారి మళ్లాయని నిరూపించగలరా? ధైర్యముంటే ఈ విషయంలో నాతో బహిరంగ చర్చకు సిద్ధమా? జాతీయ సంపదలాంటి చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి జగన్ కళ్లల్లో ఆనందం చూడాలన్న తాపత్రయం పొన్నవోలుది. చట్టం పరిధి దాటి వ్యవహరిస్తున్న పొన్నవోలుకు భవిష్యత్తులో చట్టబద్ధంగానే తగిన మూల్యం చెల్లిస్తాం వర్ల రామయ్య హెచ్చరించారు.

# జగన్ బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీం విచారణ

**● సీబీఐ దర్యాప్తు ఆలస్యంపై రఘురాజు పిటిషన్ ● సీబీఐ, జగన్, ప్రతివాదులకు నోటీసులు పంపిన సుప్రీం కోర్టు ● పిటిషన్‌పై రేపు విచారణ జరపనున్న సుప్రీం**



న్యూఢిల్లీ : అక్రమాస్తుల కేసులో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బెయిల్‌పై ఉన్న సంగతి విదితమే. ఈ నేపథ్యంలో సీబీఐ దర్యాప్తు ఆలస్యం అవుతోందని పేర్కొంటూ వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణరాజు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. విచారణను త్వరగా పూర్తి చేసేలా సీబీఐని, సీబీఐ కోర్టును ఆదేశించాలని రఘురాజు తన పిటిషన్‌లో సుప్రీం కోర్టును కోరారు. జగన్ పది సంవత్సరాలుగా బెయిల్‌పై బయట ఉన్నారని కోర్టుకు ఆయన తెలిపారు. ఈ పిటిషన్‌ను సుప్రీం కోర్టు విచారణకు స్వీకరించింది. సీబీఐ, జగన్‌తో పాటు ప్రతివాదులు అందరికీ నోటీసులు పంపింది. మరొక వైపురఘురామ పిటిషన్‌పై సుప్రీం కోర్టు శుక్రవారం విచారణ జరపనున్నది. జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్‌తో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించనున్నది.



# పుట్టపర్తిలో రాష్ట్రపతి ముర్ము

పుట్టపర్తి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : మానవసేవే మాధవసేవ అని బోధించిన శ్రీ సత్య సాయి సేవలు అందరికీ ఆదర్శనీయమని భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పేర్కొన్నారు. బుధవారం ప్రశాంతి నిలయంలోని సాయి హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్ లో శ్రీ సత్య సాయి బాబా యూనివర్సిటీ 42 వ స్నాతకోత్సవంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథి గా హాజరవ్వగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గౌరవ అతిథి గా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ లర్నింగ్ (ఎస్.ఎస్.ఎస్. ఐ.హెచ్ ఎల్) ఛాన్స్.లర్ కే చక్రవర్తి రిటైర్ ఐఏఎస్, వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ బి రాఘవేంద్ర ప్రసాద్, రాష్ట్ర మహిళా, పిల్లలు, వికలాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ మంత్రి కె.వి ఉష శ్రీ చరణ్, సత్యసాయి సెంటర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఎస్ ఎస్ నాగానంద్ , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్ము విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ పుట్టపర్తిలో శ్రీసత్యసాయి 98వ జయంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.నేడు భగవాన్ సత్య సాయి బాబా సమాధిని దర్శించే సౌభాగ్యం కలిగిందన్నారు. ప్రశాంతి అనగా ఆధ్యాత్మిక శాంతి అని అన్నారు. సదా సత్యం పలకాలని, సదా ధర్మాన్ని ఆచరించాలన్న బాబా వాక్కులను నిజ జీవితంలో అలవరుచుకొని విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. భగవాన్ సత్యసాయిబాబా తాను బోధించిన మానవతా విలువలు, ఆధ్యాత్మికత కలగలిపి ఆధునిక విజ్ఞానాన్ని అందించేందుకు చక్కటి విద్యా వ్యవస్థను నెలకొల్పారన్నారు. మనమందరం ఆధ్యాత్మిక చింతన ,కరుణ,పరోపకారం కలిగి సత్యసాయిబాబా అడుగుజాడల్లో నడవాలన్నారు. సత్యసాయి భారతీయ విద్యావిధానంలో అనాదిగా అమలవుతున్న గురుకుల విద్యా విధానానికి మెరుగులుదిద్దుతూ, నేటి సమాజ అవసరాల మేరకు మార్పులు చేసి నూతన గురుకుల విధానాన్ని అమలయ్యేలా విద్యా వ్యవస్థలను రూపొందించారన్నారు. మానవతా విలువలు, ఆధ్యాత్మికత, శాస్త్ర సాంకేతిక అంశాలతో కూడిన సమ్మిళిత విద్యను బోధిస్తూ అత్యద్భుతమైన ఫలితాలతో ప్రపంచంలోనే మేటి విద్యాసంస్థల సరసన నిలిపారన్నారు. సత్యసాయి విద్యాసంస్థలు ఉత్తమ ప్రమాణాలతో కూడిన ఆదర్శ విద్యను అందిస్తున్నాయన్నారు. భగవాన్ సత్యసాయిబాబా సేవలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. గోల్డ్ మెడల్ సాధించిన, క? కాన్వకేషన్ పొందిన విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.



# చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై నేడు విచారణ

**● ఇసుక స్కామ్ కేసులో ఏ2 గా చంద్రబాబు ● ముందస్తు బెయిల్ ఇచ్చిన న్యాయస్థానం ● రాజకీయంగా తనను దెబ్బ తీసేందుకేనని చంద్రబాబు వాదన**

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : మద్యం, ఇసుక కేసుల్లో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఇరువైపుల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం కేసుల విచారణను వాయిదా వేసింది. మద్యం కేసులో చంద్రబాబు, కొల్లు రవీంద్ర ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణను గురువారానికి వాయిదా వేసింది. అలాగే ఇసుక పాలసీ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను శుక్రవారాని (ఈ నెల 24)కి వాయిదా వేసింది. ఈ కేసులో తదుపరి వాదనలను అడ్వకేట్ జనరల్ వినిపించనున్నారు.

సామాన్యులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే : ఈ రెండు కేసుల్లోనూ చంద్రబాబు తరపు న్యాయవాదుల వాదనలు పూర్తయ్యాయి. సీఐడీ అభియోగాలపై ఆధారాలు లేవని వారు వాదించారు. రాజకీయ కక్షతోనే వరుస కేసులు నమోదు చేస్తున్నారంటూ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 17 - ఏ నిబంధన చంద్రబాబుకు వర్తిస్తుందని పేర్కొన్నారు. అభియోగాలు నమోదుకు గవర్నర్ అనుమతి తీసుకోలేదన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని క్రిమినల్ కేసు ద్వారా విచారణ జరపకూడదని చంద్రబాబు తరపు న్యాయవాదులు వాదించారు. ఉచితంగా ఇసుకను ఇచ్చారు కాబట్టి ఖజానాకు నష్టం జరిగిందని అనడానికి వీల్లేదన్నారు. అది ప్రభుత్వ నిర్ణయం, సామాన్యులకు మేలు చేయాలనే ఉద్దేశంతో చేసిన నిర్ణయంగానే చూడాలని కోరారు. ప్రభుత్వం విధానపరంగా తీసుకున్న నిర్ణయాన్ని తప్పు పట్టేందుకు ఏముంటుందని ప్రశ్నించారు. ఉచిత ఇసుక అనేది ఏవిధంగానూ చట్ట విరుద్ధం కాదని వాదించారు. ఇసుక ధరలు ఆకాశాన్ని అంటుతున్న సమయంలో పేదలకు, భవన నిర్మాణ పనులకు అందుబాటులో ఉండేలా అప్పటి ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇవ్వాలని ఈ విధాన పరమైన నిర్ణయం తీసుకుందని కోర్టుకు తెలిపారు.

# డ్రగ్స్ అడ్డాలుగా మెడికల్ కాలేజీలు



అమరావతి: ఒంగోలు మెడికల్ కాలేజీలో జరిగిన గంజాయి బ్యాచ్ దాడులపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పందించారు. ప్రజల ఆరోగ్యాలు కాపాడే బావి డాక్టర్లు గంజాయికి బానిసలై ఉన్మాదులుగా మారి కొట్టుకుని ఆసుపత్రిలో పేషెంట్లు అయ్యారని వ్యాఖ్యానించారు. మెడికల్ కాలేజీలు డ్రగ్స్ అడ్డాలుగా మారాయని, కర్నూలు, ఒంగోలు మెడికల్ కాలేజీలలో గంజాయి బ్యాచ్‌ల దాడులతో ఈ విషయం స్పష్టమైందని అన్నారు. మత్తుకి బానిసైన కొంతమంది మెడికోల హింసాత్మక ప్రవర్తన చూశాక రాష్ట్రంలో పరిస్థితిపై భయమేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. స్కూల్లో విద్యార్థులు గంజాయికి బానిసవ్వడం యువగళం పాదయాత్రలో చూశానని ప్రస్తావించారు. మరోవైపు విశాఖలో జరిగిన స్కూలు పిల్లల ఆటో ప్రమాదం తనను షాక్ కు గురిచేసిందని నారా లోకేష్ పేర్కొన్నారు. తన గుండెను పిండేసిందన్నారు. పసి బిడ్డలకు ఏమీ కాకూడదని.. తిరిగి ఆడుతూ పాడుతూ స్కూలుకు వెళ్లే రోజు త్వరగా రావాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ధైర్యంగా ఉండాలని తల్లిదండ్రులను కోరుతున్నానని నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖలోని సంఘం శరత్ వద్ద స్కూలు పిల్లలను తీసుకెళుతున్న ఆటోను లారీ ఢీకొట్టింది. స్కూలు పిల్లలతో వెళ్తున్న ఆటోను లారీ ఢీ కొట్టింది. 8 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. విద్యార్థుల్లో నలుగురు బాలికలు, నలుగురు బాలురులు ఉన్నారు. ఇప్పటికే ముగ్గురు డిశ్చార్జ్ అయ్యారు. నలుగురు విద్యార్థులకు ఎటువంటి ప్రాణహాని లేదు. ఒక పాప పరిస్థితి సీరియస్‌గా ఉంది. ప్రమాద స్థలాన్ని నగర డీసీపీ శ్రీనివాస్ పరిశీలించారు. లారీ డ్రైవర్‌తో పాటు క్లీనర్‌ను పోలీసులు విచారిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాలు కాపాడే భావి డాక్టర్లు గంజాయికి బానిసలై ఉన్మాదులుగా మారి కొట్టుకుని ఆస్పత్రిలో పేషెంట్లు అయ్యారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.

# దెబ్బ మీద దెబ్బతో దిక్కుతోచని స్థితిలో వైసీపీ

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : దెబ్బమీద దెబ్బతో వైసీపీ దిక్కుతోచని స్థితిలో పడిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. టీడీపీ బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంతో వైసీపీ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. తమ అధినేత చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావడంతో సీఎం జగన్, వైసీపీ గ్యాంగ్ అసహనంతో ఏం మాట్లాడుతున్నారో తెలియని స్థితికి చేరారని విమర్శించారు. గడపగడపకూ వెళ్లిన వైసీపీ నేతలను ప్రజలు తరిమి తరిమి కొడుతున్నారన్నారు. భవిష్యత్తులో తాము అందించే పథకాల గురించి చెబుతుంటే వైసీపీ నేతలకు ఎందుకంత అసహనమని ఓ ప్రకటనలో ప్రశ్నించారు.

ఎందుకంత కోపం, అక్కసు? : ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఇస్తామంటే ఎందుకంత కోపమని నిలదీశారు. చదువుకునే ప్రతి బిడ్డకూ రూ.15 వేలు ఇస్తామంటే ఎందుకంత అసహనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటా మూడు సిలిండర్ల హామీపై ఎందుకంత కడుపు మంటని ఎద్దేవా చేశారు. నిరుద్యోగ భృతి హామీపై ఎందుకంత నిరుత్సాహమన్నారు. అన్నదాతకు రూ.20 వేలు ఇస్తామంటే ఎందుకంత అక్కసని ఆక్షేపించారు. బీసీలకు రక్షణ చట్టం తెస్తామంటే బరితెగింపు మాటలేలా? అని ప్రశ్నించారు. ఇంకెన్నాళ్లీ తప్పుడు ప్రచారాలతో కాలం నెట్టుకొస్తారని మండిపడ్డారు. జగన్ రెడ్డిలా ప్రజల వ్యక్తిగత డేటా తెదేపా సేకరించడం లేదన్నారు. వాలంటీర్లతో వివాహేతర సంబంధాల గురించి ఆరా తీసిందెవరని నిలదీశారు. సమాచారాన్నంతా రామ్ ఇన్ఫోటెక్ కంపెనీకి దోచిపెట్టిందెవరని దుయ్యబట్టారు. 2024 ఎన్నికల తర్వాత వైసీపీని ప్రజలు బంగాళాఖాతంలో కలిపేయడం తథ్యమని అచ్చెన్న ధీమా వ్యక్తం చేశారు.

అమాయకులపై ప్రతాపమా? : మరోవైపు, అనంతపురంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ చంద్రశేఖర్ రెడ్డిపై తాడిపత్రి సెబ్ పోలీసుల దాడిని అచ్చెన్న ఖండించారు. అక్రమ మద్యం సరఫరా చేసే వారిని వదలి అమాయకులపై ప్రతాపం చూపటం ఏంటని ప్రశ్నించారు. ముద్దాయి ఎవరో తెలియకుండా పోలీసులు దాడి చేయడం సెబ్ పనితీరుకు అద్దం పడుతోందని విమర్శించారు. గాయపడిన చంద్రశేఖర్ రెడ్డికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఘటనకు భాద్యులైన సెబ్ పోలీసులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# విశాఖ దక్షిణంలో ఉవ్వెత్తున సాగిన సామాజిక సాధికార బస్సు యాత్ర

విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : విశాఖ దక్షిణ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఉవ్వెత్తున ఎగసి ఉత్సాహంగా సాగింది. విశాఖ నగరంలోని డైమండ్ పార్కు నుంచి డాబాగార్డెన్స్, జగదాంబ ,పూర్ణామార్కెట్ మీదుగా టౌన్ కొత్త రోడ్డు కు జనసందోహం మధ్య బైక్ ర్యాలీ స్వాగత యాత్రతో సామాజిక సాధికార బస్సు చేరుకుంది. అంతకుముందు నియోజకవర్గంలో ఇటీవల చేపట్టిన పలు సంక్షేమ పథకాల లబ్ధిదారులతో ముచ్చటించి, అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారామ్, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్, ఐటీ మంత్రి గుడివాడ అమర్ నాథ్, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్ భాషా, ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్, ఎమ్మెల్సీలు వరుదు కల్యాణీ, వంశీకృష్ణ శ్రీనివాస్ బహిరంగ సభకు హాజరయ్యారు.

**జగన్ ఒక నిజం.. చంద్రబాబు ఓ అబద్ధం, బాల కార్మిక వ్యవస్థను రూపుమాపిన దివ్య ఔషధం జగనన్న అమ్మఒడి : మంత్రి చెల్లుబోయిన**

టౌన్ కొత్త రోడ్డు జంక్షన్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ మాట్లాడుతూ, సామాజిక సాధికరత అనే మాట చెప్పడానికి జగన్ కు తప్ప దేశంలో మరే నేతకు అర్హత లేదన్నారు. అణగారిన వర్గాలకు ఆలోచన చేసే శక్తి లేదన్నది చంద్రబాబు భావన అని మండిపడ్డారు. మోసానికి ఒక రూపం , అబద్ధానికి ఒక రూపం చంద్రబాబు అని విమర్శించారు. అనుభవం కలిగిన నేతనంటూ ప్రజలను చంద్రబాబు మోసం చేస్తాడని, బీసీల అప్పుల తీర్చేస్తానని, ఇంటికో ఉద్యోగం, మహిళలను డ్వాక్రా రుణాలు కట్టేస్తానని మాయ మాటలు చెప్పి మోసం చేసిన నాయుకుడు చంద్రాబు అని మండిపడ్డారు. నిజం అంటే జగన్, అబద్ధం అంటే చంద్రబాబు అని నినదించారు. మత్స్యకారులకు కష్టం వస్తే గంటలో చెక్కులు పంపిణీ చేయించిన నేత జగన్ నిజమైన నేత అయితే, మోసాలతో కాలం వెళ్లబుచ్చే అబ్ధం చంద్రబాబు అన్నారు. అబద్దం 14 ఏళ్లు ప్రజలన్ని పట్టి పీడిస్తే, నిజం రూపంలో కలలను సాకారం చేస్తున్న జగన్ మనకు ముద్దు అని పేర్కొన్నారు. పేదరికం నిర్మూలించడానికి వచ్చిన అవతార రూపమే జగన్ అని అభివర్ణించారు. అమ్మఒడి అనే ఔషధం వేసి బాల కార్మిక వ్యవస్థను రూపు మాపిని స్ఫూర్తిదాయక నేత జగన్ అన్నారు.



***మరోసారి సీఎంగా జగన్ గెలుపు ఉత్తరాంధ్ర నుంచే ఆరంభం కావాలి, సామాజిక సాధికార చోదక శక్తి జగన్ – స్పీకర్ తమ్మినేని***

స్పీకర్ తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన 75 ఏళ్లుగా రాజ్యాంగం ప్రకారం వెనుకబడిన వర్గాల అభ్యున్నతి జరగాల్సి ఉన్నా సాధ్యం కాలేని పరిస్థితిలో రాజ్యాంగానికి గౌరవం లేని దుస్థితిలో , తన నాలుగున్నరేళ్ల పాలనలో అణగారిన వర్గాల కోసం ఆలోచన చేసి సామాజిక సాధికారతకు చోదక శక్తిగా జగన్ నిలిచారన్నారు. వీధిలో కాలువ, రోడ్డు, బిల్డింగ్ కడితేనే అభివృద్ధా. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం అభివృద్ధా అన్నది చెప్పాలని కోరారు.

# తెలంగాణ నా గుండె చప్పుడు

**● ఇకపై తెలంగాణలోనూ రాజకీయాలు చేస్తా ● జనసేన అధినేత పవన్ కళ్యాణ్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ నా గుండెచప్పుడు. ఇకపై తెలంగాణలోనూ అడుగుపెడుతున్నాను. తెలంగాణ ధైర్యంతోనే ఆంధ్రాలో రౌడీలను, ఫ్యాక్షనిస్టులను ఎదుర్కొంటున్నాను అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. బుధవారం హనుమకొండలో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప సభలో పవన్ పాల్గొని ప్రసంగించారు. బలిదానాల తెలంగాణలో ఇంత అవినీతి ఉంటుందని తాను ఊహించలేదన్నారు. కమీషన్ల రాజ్యం నడుస్తోందని మండిపడ్డారు. ఆంధ్రా జన్మనిస్తే తెలంగాణ పునర్ జన్మనిచ్చిందని అన్నారు. పదేళ్లలో తాను తెలంగాణపై మాట్లాడలేదని అన్నారు. ప్రధాని అంటే తనకు ఎంతో గౌరవం ఉందని తెలిపారు. దశాబ్దం తర్వాత మాట ఇస్తున్నానని... వచ్చే ఏడాది నుంచి ఆంధ్రాలో లాగే తెలంగాణలోనూ తిరుగుతాను అని జనసేనాని స్పష్టం చేశారు. బీసీ ముఖ్యమంత్రి కావాలని కోరుకునే వారిలో తాను కూడా ఉన్నానన్నారు. తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని తెలంగాణలో బీజేపీతో కలిసి పనిచేస్తామని వెల్లడించారు. తెలంగాణ పోరాట స్ఫూర్తితోనే జనసేన స్థాపించామని తెలిపారు. 2009లో స్థాపించిన పార్టీ ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని నిలబడటానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమే కారణమని చెప్పుకొచ్చారు. నాడు తెలంగాణకు మద్దతు ఇచ్చిన వారిలో తాను ఒకడిని అని అన్నారు. బీజేపీ అభ్యర్థులు రావుపద్మ, ప్రదీప్ రావును గెలిపించాలని కోరారు. సమస్యలొస్తే తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తెలంగాణలో దళిత ముఖ్యమంత్రిని చూడలేకపోయామని.. బీసీ ముఖ్యమంత్రినైనా చూడాలని అందుకే బీజేపీతో కలిసినట్లు తెలిపారు. జనసేన – బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పవన్ కళ్యాణ్ కోరారు.

# బీసీలకు మరింత సంక్షేమం

**● సామాజిక న్యాయంలో సీఎం జగన్ దేశానికే ఆదర్శం ● చంద్రబాబు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు ● దేశమంతా సీఎం జగన్ నిర్ణయాలను మెచ్చుకుంటున్నారు ● కులగణనపై జగన్ సంకల్పానికి సలాం ● వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య**



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం జగన్ కుల గణన నిర్ణయం హర్షణీయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అన్నారు. బుధవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడుతూ దేశమంతా సీఎం జగన్ నిర్ణయాలను మెచ్చుకుంటున్నారని, రానున్న రోజుల్లో ఇంకా మరింత సంక్షేమం బీసీలకు అందుతుందన్నారు. చరిత్రలో సీఎం జగన్ పేరు చిరస్థాయిగా ఉంటుంది. గుడిసెలో ఉండేవారు సైతం డాక్టర్లు, ఇంజనీర్లు అవుతున్నారు. పిల్లల చదువులతో కుటుంబాల జీవితాలు మారిపోతున్నాయి. విదేశాలలో మన వాళ్లు ఎక్కడ చూసినా కనిపిస్తున్నారు. జగన్ చేపట్టినన్ని సంస్కరణలు మరెవరూ చేయలేదు. చంద్రబాబు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. సరైన పదవులు కూడా ఇవకుండా మమ్మల్ని అవమానపరిచారు. ఏ రాష్ట్రం వెళ్లినా ఏపీ గురించి, జగన్ గొప్పగా చెప్పుకుంటున్నారని కృష్ణయ్య పేర్కొన్నారు. లోటు బడ్జెట్ ఉన్నా మెరుగైన సంక్షేమం అందిస్తున్నది జగన్ మాత్రమే. ఇతర నాయకులు జనాన్ని ఓటర్లుగా మాత్రమే చూస్తారు. జగన్ మాత్రమే తమ కుటుంబ సభ్యులుగా చూస్తారు. అందుకే వారందరికీ మేలు చేస్తున్నారు. కులాల లెక్కలు తీయటం వలన రిజర్వేషన్లు పెరుగుతాయి. పదవులు ఇంకా పెరుగుతాయి. బీసీల నాయకత్వం జగన్ హయాంలో బాగా పెరిగింది. కులాల లెక్కలు తీయటానికి పాలకులు భయపడతారు. కానీ సీఎం జగన్ ఎంతో ధైర్యంగా ఆ పని చేస్తున్నారు. 18 మంది ఎమ్మెల్సీలు ఇస్తే అందులో 11మంది బీసీలకే ఇచ్చారు. బస్సుయాత్రలకు జనం నుండి విశేష స్పందన లభిస్తోంది. బీసీల అభ్యున్నతికి జగన్ చేస్తున్న సహాయం మరువలేనిదని కృష్ణయ్య కొనియాడారు.

***వెనుకబడిన వర్గాలకు గుర్తింపు :*** స్వాతంత్ర్యం వచ్చాక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కానీ, విభజిత రాష్ట్రంలోనూ ఏ ప్రభుత్వం కల్పించని రాజకీయ పదవులు జగన్ నాయకత్వంలో బీసీ వర్గాలకందాయి. మంత్రివర్గంలో 67శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు స్థానం కల్పించిన ఘనత జగన్‌గారికే దక్కుతోంది. 23 మంది కేబినెట్‌లో 11 మంది బీసీలకు మంత్రిపదవులు ఇచ్చారు. అంతేకాదు ఎనిమిది రాజ్యసభ స్థానాల్లో నాలుగు రాజ్యసభ స్థానాలు బీసీలకు ఇచ్చారు.

***కులగణనకు అందరి మద్దతు అవసరం :*** బీసీ కులగణన అనేది వందేళ్ల క్రితం జరిగింది. కులగణన కోసం బీసీలందరూ కలలుగన్నారు. కులగణన కోసం ఎప్పటి నుంచో చాలా మంది డిమాండ్ చేస్తున్నారు. ఇన్నాళ్లకు జగన్‌మోహన్‌రెడ్డి దయ వల్ల రాష్ట్రంలో బీసీ కులగణన జరుగుతోందంటే సర్వత్రా హర్షం వ్యక్తమౌతుంది. అయితే ఈ కార్యక్రమం గిట్టని కొందరు నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. టీడీపీ నేతల మాయమాటల్ని, అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరు. నిజానికి పార్లమెంట్‌లో ప్రతి బీసీ ఎంపీ కూడా కులగణనను కోరుకుంటున్నారు. బీహార్‌లో కులగణన జరగడం కూడా చూశాం. కనుక, రాష్ట్రవ్యాప్తంగా బీసీ కులగణనకు అందరూ మద్దతుగా నిలవాల్సిన అవసరముంది.

***బడుగుల చదువుకు ప్రోత్సాహం :*** రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాల విద్యపై ప్రధానంగా దృష్టి సారించింది. పేద కుటుంబాల పిల్లలకు విద్య ఖరీదైన వ్యవహారం కాకూడదని ప్రభుత్వ పాఠశాల విద్యను పూర్తిగా మార్చింది. నాడునేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణల్ని తెచ్చింది. పేద పిల్లలు కూడా ఇంజినీర్లు, డాక్టర్లు, లాయర్లుగా ఎదగాలనేది జగన్‌గారి ఆశయం. కనుకే, జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన లాంటి పథకాలను సద్వినియోగం చేసుకుని పిల్లలు పైచదువులు చదువుతున్నారు.

# మేమేమి చేశాము పాపం!

**● కొల్లూరు, కర్ధనూర్ ప్రాంత ప్రజల ఆవేదన ● అధికార పార్టీకి ఓటు వేయడమే మా పాలిట శాపమా? ● డబుల్ బెడ్ రూం ఇండ్లు రాని గ్రామస్తుల ఆక్రందన! ● అరచేతికి తేనె రాసి మోచేతిని నాకిస్తరా! ● ప్రభుత్వంపై కొల్లూరు,కర్ధనూర్ ప్రాంత ప్రజల తీవ్ర వ్యతిరేకత! ● గూడెంగుండెల్లో గుబులు పుట్టిస్తున్న డబుల్ బెడ్ రూమ్ పథకం!**

హైదరాబాద్ మేజర్ న్యూస్ ప్రతినిధి : ఎంతో ప్రతిష్టాత్మక పథకం..! వేలకోట్ల ప్రభుత్వ ధనం వెచ్చించి వందల ఎకరాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం..! నిర్మాణ గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నిరుపేద ప్రజల కళ్ళల్లో ఆనందం..! సొంత ఇల్లు లేని మాకు ఈ ప్రభుత్వం పుణ్యమా అని ఇండ్లు రాబోతున్నాయి..! కచ్చితంగా రావాలనీ లోన ఎందరో దేవుళ్ళకు మొక్కుకొని..! మనసులోనే ముడుపులు కట్టుకున్నారు..! నిర్మాణ దశ పూర్తవుతుంది. త్వరలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఇక కచ్చితంగా డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయిస్తారు. అందులో మీ పేరు ఉందో లేదో కనుక్కోండి అంటూ బంధువుల సూచనలు..! ఇంతలోనే అధికారుల ప్రకటన కొల్లూర్, కర్దనూర్ ప్రాంత పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్రూంల ఇండ్లు కేటాయిస్తున్నాం అంటూ..! ఇక ఏముంది ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న క్షణం..! చాలామంది నిరుపేదల సొంత ఇంటి కల కల గానే మిగిలే సందర్భాన్ని అధిగమించి తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాబోతున్నాయి అన్న ఆనందం..! ఆ ఆనంద క్షణాలు అనుభవిస్తున్న పేదోడి ఆశలపై నీళ్లు చల్లుతూ అధికారుల ప్రకటన..! ఇక్కడ నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు స్థానిక నిరుపేదలకు కాదనీ నగరం నలు మూలల నుండి నిరుపేదలను గుర్తించి వారికి కేటాయించాలనీ ప్రభుత్వం ఆదేశించిందనే ప్రకటన..! ఇంకేముంది కొల్లూరు, కర్దనూర్ ప్రాంత నిరుపేదల కలల కుదింపు..! ఆ వెంటనే ఆ ఎదురుచూపు జీవితాల కళ్ళల్లో కన్నీటి పొర..! ఐదు సంవత్సరాల నిరుపేద కలల మీద నీళ్లు చల్లిన ప్రభుత్వంపై ప్రజల ఉక్రోషం..!అరిచేతికి తేనె రాసి మోచేతిని నాకించారు. అంటూ స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వంపై నిరాశతో కూడుకున్న ఆవేదనతో స్థానిక ప్రజలు గొల్లుమంటున్నారు..!కేటాయింపు జరగకముందే కూలిపోయిన తమ కలల సౌదాలను తలుచుకొని, తలుచుకుని కుమిలిపోతున్న నిర్భాగ్యులపై సూర్య దినపత్రిక ఎక్స్ క్లూజివ్ కథనం..!

**కోలాహలంగాకొల్లూరులో :** పటాన్ చెరు నియోజకవర్గం, రామచంద్రపురం మండలంలోని కొల్లూరు ప్రాంతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ల గృహిహ సముదాయం ఆసియా ఖండంలోనే పెద్దదిగా చరిత్రలోకెక్కనుంది. 1432 కోట్లతో 15,600 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను 117 బ్లాకులుగా విభజించారు. ప్రతి బ్లాకులో లిఫ్టులతో పాటు జి ప్లస్ 11 అంతస్తుల చొప్పున నిర్మించారు. 124 ఎకరాల స్థలం లో నిర్మించిన ఈ డబుల్ బెడ్ రూమ్ లను జిహెచ్ఎంసి పరిధిలో నివసిస్తున్న నిరుపేదలకు అందజేయనున్నారు. ఇందులో గత రెండు నెలల క్రితం కొందరు లబ్ధిదారులను ఎంపిక చేసి ఎంతో ఆర్భాటంగా, ప్రచార దర్పం కనిపించేలా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఇది ఇలా ఉంటే..!

**ఆగామేఘాల మీద కర్దనూర్‌లో :** ఇదే నియోజకవర్గంలోని పటాన్ చెరు మండలం కర్దనూర్ గ్రామ పరిధిలో నిర్మించిన సుమారు 2,580 డబుల్ బెడ్ రూమ్ గృహిహ సముదాయాన్ని భారీ బడ్జెట్ తో నిర్మించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను 16,8 బ్లాకులుగా విభజించి 11 అంతస్థుల చొప్పున నిర్మించారు. సుమారు 13 ఎకరాలలో నిర్మించిన ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని గత రెండు నెలల క్రితం కొందరు లబ్ధిదారులను ఎంపిక చేసి కేటాయించారు.అయితే అంతా బాగున్నా కర్దనూర్ గ్రామంలో నిర్మించిన ఇండ్లలో ఆ గ్రామస్తులకు ఒక్కరికి సైతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించకపోవడం విస్తు కలిగిస్తుంది.ఏదైతే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించిన అసైన్డ్ భూముల్లో రైతులు గతంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనాధారం పొందేవారు.అయితే డబుల్ బెడ్ రూమ్ల నిర్మాణానికి స్థలం అవసరం కావడంతో ఆ రైతులకు ఉచిత వాగ్దానాలు ఇచ్చి నష్టపరిహారం సైతం ఇవ్వకుండానే భూములను లాక్కొని డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణాన్ని చేపట్టినట్లు రైతులు ఆరోపిస్తున్నారు.అయితే సొంత గ్రామస్తులకు అందులో ఒక్క ఫ్లాటు కేటాయించకపోవడం విచారకరం ఎన్నో కలలు కన్న స్థానికులకు ఇండ్లు కేటాయించకపోవడం ఇదెక్కడి న్యాయం అంటూ ఇటు కొల్లూరు అటు కర్దనూర్ ప్రాంత నిరుపేద లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంత అనాలోచితంగా వందశాతం స్థానికేతరులకు కేటాయించాల్సిన అవసరం ఏమొచ్చింది.అని స్థానికులు ప్రజాప్రతినిధులను,అధికారులను ప్రశ్నిస్తున్నారు. అసలు స్థానికులను పరిగణలోకి తీసుకోకపోవడానికి గల కారణాలు ఏమిటి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఆగామేఘాల మీద జిల్లా కలెక్టర్ నుండి స్థానిక ఎమ్మెల్యే వరకు కనీసం ఆలోచించకపోవడం ఏమిటనీ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. స్థానికేతరులకు ఇల్లు కేటాయిస్తే స్థానికంగా వ్యతిరేకత వస్తుంది అన్న ప్రశ్న సహజంగా నైనా వారికి తట్టకపోవడం విచారకరం.ఇటు కొల్లూరు అటు కర్దనూర్ ఇరు ప్రాంతాలలో డబుల్ బెడ్ రూమ్ ల సముదాయం పూర్తి దశలో పూర్తి అయ్యి, పూర్తి కేటాయింపులు ముగిసిన తర్వాత అక్కడ పారిశుద్ధ్య పనికి స్థానికులను వాడుతారా..? స్థానికులు పారిశుద్ధ్య పనులకే అర్హులా..?అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కర్దనూర్ గ్రామంలో 1100 పై చిలుకు ఓటర్లు ఉన్నారు.అందులో లబ్ధిదారులను ఎంపిక చేసి అసైన్డ్ భూముల్లో 75 గజాల చొప్పున ప్లాట్లుగా విభజించి ఇచ్చి ఉంటే గ్రామంలోని చాలామంది నిరుపేద అర్హులకు లబ్ధి చేకూరేదనీ అన్న అభిప్రాయం స్థానిక ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. అయితే ఈ డబుల్ బెడ్ రూమ్ ల తతంగం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతకు దారితీస్తుంది.అని ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధులు గుర్తించకపోవడం వ్యవస్థ నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా చెప్పుకోవచ్చు.

**దుర్గేష్ మాజీ వార్డు సభ్యులు,కర్థనూర్ గ్రామ రైతు :**



మా గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కడుతున్నారు. మాకు అందులో ఇండ్లు కేటాయిస్తారని ఎంతగానో ఆనందపడ్డాం. కానీ మా గ్రామంలో నిర్మించిన ఇండ్లను ఇతర గ్రామస్తులకు కేటాయించడం ఎంతవరకు సమంజసం. మా గ్రామంలో నిరుపేదలు అధికారులకు ఎమ్మెల్యేకు కనిపించలేదా. మా భూములు లాక్కుంటే మౌనంగా ఉన్నాం. ఇప్పుడు భూములు పాయే. ఇండ్లు రాకపోయే ఎవరిని నమ్మాలో తెలియని పరిస్థితిలో ఉన్నాం.

**రాజు కర్థనూర్, గ్రామస్తుడు :**



నేను అధికార పార్టీ కార్యకర్తను. నాకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు దక్కలేదు. మొదటి నుండి ఇస్తాం ఇస్తాం అంటూ ఆశ చూపి చివరి క్షణంలో స్థానికేతరులకు కేటాయించి మా గ్రామస్తులను అన్యాయం చేశారు. మా గ్రామస్తులకు కచ్చితంగా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాల్సిందే.



**పోచమ్మ గ్రామస్తులు :** మేము మా భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందే వారము. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పుణ్యమా అంటూ ఉన్నభూమి లాక్కున్నారు. ఒక్క రూపాయి నష్టపరిహారం ఇవ్వలేదు. మా బ్రతుకులు ఆగం చేసింర్రు. ఇప్పుడు భూమి లేదు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేదు. అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి. నష్టపరిహారం ఇప్పించాలి.

**సౌందర్య గ్రామ రైతు మాజీ వార్డు సభ్యురాలు**



మా భూమిని లాక్కున్నారు. అసైన్డ్ భూములను లాక్కుంటే నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించాలి.కానీ పరిహారం చెల్లించలేదు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేదు.ఇదెక్కడి న్యాయం. మమ్మల్ని కొట్టి ఎవరికో పెడతాం అంటే సహించేది లేదు.మాకు న్యాయం జరగాలి.గ్రామస్తుల మధ్య 25 శాతం మందికి ఎమ్మెల్యే ఇండ్లు ఇప్పిస్తానని వాగ్దానం చేశారు.ఎమ్మెల్యే మాట నిలబెట్టుకోవాలి.ఇప్పుడు మా గతి ఏమిగాను.మాకు న్యాయంగా రావలసిన పరిహారం ఇప్పించాలి. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పించాలి.

**శ్రీనివాస్, ఉపసర్పంచ్ కర్థనూర్**



నాకు అక్కడ మూడు ఎకరాల అసైన్డ్ భూమి ఉంది.కానీ ఒక్క రూపాయి నష్టపరిహారం చెల్లించకపోగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు దక్కలేదు.సరే గ్రామస్తులకైనా ఇండ్లు కేటాయిస్తారు కదా అని సమాధాన పరచుకుంటే గ్రామానికి చెందిన ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడం దారుణం. ఎట్టి పరిస్థితుల్లో గ్రామస్తులకు ఇల్లు కేటాయించాలి.స్వాధీనం చేసుకున్న అసైన్డ్ భూములకు నష్టపరిహారం చెల్లించాలి.ఇచ్చిన మాట నిలబెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే మా గ్రామంలో అడుగుపెట్టాలి.




**స్థానిక ఎమ్మెల్యే వాగ్దానం బుట్టదాకలేనా? :** ఇరు ప్రాంతాలలో నిర్మించిన ప్రతిష్టాత్మక డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం స్థానిక నిరుపేద అర్హులను కించపరిచే విధంగా ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాబోయేది ఎన్నికల సమయం ఈ సమయంలో ఇండ్ల పంపిణీ చేసేసి ప్రచార ఆర్భాటాలకు తెరలేపాలని చూసిన ప్రభుత్వానికి స్థానికుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురయ్యేలా ఉంది.మరి స్థానికేతరులకు డబుల్ బెడ్ రూమ్ ల ఇండ్లు కేటాయిస్తే తాను తన ఓటర్లకు సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందనీ స్థానిక ఎమ్మెల్యే గ్రహించలేదా..?తన నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూములు నిర్మించి హైదరాబాద్ నలుమూలల నిరుపేదలకు కేటాయిస్తుంటే ఆయన మౌనంగా ఉండటానికి గల కారణాలు ఏమిటి..?తన నియోజకవర్గ నిరుపేదలంటే స్థానిక ఎమ్మెల్యే కు లెక్క లేదా..? అన్న ప్రశ్న పలు గ్రామాల ప్రజలు ఆవేదనతో అడుగుతున్నారు..!కర్దనూర్ గ్రామంలో ఇండ్ల కేటాయింపు జరిపినప్పుడు స్థానికులు వ్యతిరేకించి ఎమ్మెల్యేను నిలదీశారు. అయితే స్థానిక నిరుపేద అర్హులకు 25 శాతం ఇండ్లు కేటాయించేలా చూస్తానని మాట ఇచ్చిన ఎమ్మెల్యే ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.రెండు మండలాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడినా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడకపోవడం ఏమిటనీ ఆయన మాట నీటిమూటేనా..?అంటూ ఇరు ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయితే మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ పరిస్థితుల్లో అధికార పార్టీ అభ్యర్థి,స్థానిక ఎమ్మెల్యే రామచంద్రపురం, కొల్లూరు మండలాల గ్రామాలలో ప్రచారం నిర్వహించుకోవడం అంత సులభంగా కనిపించడం లేదు.

**ఎప్పటికీ పూర్తయ్యేను :** పటాన్ చెరు నియోజకవర్గంలోని అమీన్ పూర్, బచ్చుగూడెం, చిట్కుల్,ముత్తంగి గ్రామాలతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా మరికొన్ని ప్రాంతాల్లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం నిర్మాణ దశలోనే అర్ధాంతరంగా ఆగిపోయింది. అందుకు కారణాలు ఏమిటి..?గత ఐదు సంవత్సరాల క్రితం అధికార పార్టీ మేనిఫెస్టోలో డబుల్ బెడ్ రూంల పథకం ప్రజలకు వివరించేటప్పుడు ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ పండగలకి అల్లుడు వస్తే ఎక్కడ పడుకోవాలి..? కూతురు వస్తే ఎక్కడ ఉండాలి..?అంటూ ప్రసంగాలతో ప్రజల మనసు ల్లో కొత్త ఆశకు ఆజ్యం పోశారు.దాంతో ఈ పథకం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. కానీ ప్రభుత్వం తూతూ మంత్రంగా ఈ పథకాలను ప్రారంభించి మధ్యలోనే నిలిచిపోయినా చూస్తూ ఉండడం వెనక గల కారణాలు ఏమిటి..?ఈ పథకం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉన్నా ఆచరణ సాధ్యం అంత తేలిక కాదు అన్న విమర్శలు ఉన్నాయి. ఒకవేళ పూర్తి దశలో నిర్మించి నిరుపేదలకు కేటాయిస్తే వాటి నిర్వహణ ఆచరణ అసాధ్యం..! ఎన్నో రకాల సమస్యలు ఉత్పన్నమవడం తథ్యం. ఏది ఏమైనా ఏ ప్రాంతంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ సముదాయాలలో ఆయా ప్రాంత ప్రజలకు కనీస ప్రాతిపదికన అర్హులను గుర్తించి కేటాయిస్తే సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉంటాయి.ఈ ప్రాంత సమస్యపై స్థానిక ఎమ్మెల్యే జిల్లా మంత్రులతో చర్చించి స్థానిక నిరుపేద అర్హులకు ఇండ్లు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# హామీలన్నీ నెరవేర్చాం

**● తెలంగాణ ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలించాం ● రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వెనక్కి తగ్గేదే లేదు ● కాంగ్రెస్ వాగ్దానాలన్నీ బూటకం ● ఎన్నికల ఫలితాలు రాగానే జాబ్ క్యాలెండర్‌పై దృష్టి సారిస్తాం : రాష్ట్ర మంత్రి కేటీఆర్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: నిధులు, నీళ్లు, నియామకాలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇచ్చిందని రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిందని, ప్రజా సమస్యల పరిష్కార విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని పేర్కొన్నారు. బుధవారం ఆయన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. యువతకు ఆలంబనగా నిలుస్తామని ప్రకటించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత జాబ్ క్యాలెండర్పై దృఎష్టి పెడుతామని ప్రకటించారు. మునుగోడు దుస్థితికి కారణమైన కాంగ్రెస్పై మండిపడ్డారు. 60 ఏళ్ల పాటు మనుగోడు ప్రజలను ఇబ్బందులకు గురి చేసింది ఎవరి ప్రశ్నించారు. గతంలో ఆ పార్టీకి 11 ఛాన్సు ఇచ్చినా ఏం చేశారంటూ మండిపడారు. టీపీసీసీ అధ్యక్షుడు మూడు గంటలు పొలాలకు కరెంట్ చాలని చెబుతున్నాడని.. మరి మూడు గంటలు కరెంట్ సరిపోతుందో.. లేదో చెప్పాల్సింది ప్రజలేనన్నారు. కరెంటు కావాలో.. కాంగ్రెస్ కావాలో తేల్చుకోవాలన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే పింఛన్ను రూ.5వేలకు పెంచుతామన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద 18ఏళ్లు నిండిన మహిళలకు రూ.3వేలు అందించనున్నట్లు తెలిపారు. అలాగే అసైన్డ్ భూముల ఉన్న వారికి యాజమాన్య హక్కులు కల్పించనున్నట్లు చెప్పారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంతడ్డి బీజేపీ సిద్ధాంతాలను కాంగ్రెస్లో అమలు చేస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని ఒక్కసారి సైతం విమర్శించలేదన్నారు. కాంగ్రెస్ హవా అనేది సామాజిక మాధ్యమాల్లో ప్రచారం మాత్రమేనంటూ సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ 80 సీట్లలో విజయం సాధించి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. తొమ్మిదేళ్ల పాలనలో మైనారిటీలకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం చాలా చేసిందని, వారి మద్దతు తమకే ఉంటుందని పేర్కొన్నారు. రైతుబంధు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఈసీని రెండుసార్లు కోరామని కేసీఆర్ పేర్కొన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్కు లేని అడ్డంకి రైతుబంధుకు ఎందుకు అంటూ ప్రశ్నించారు.

# లెక్క తగ్గదు.. తగ్గితే దేనికైనా రెడీ

**● కాంగ్రెస్‌కు 80 సీట్లు ఖాయం ● కేసీఆర్‌కు పదేళ్లు అవకాశం ఇచ్చారు ● పోడు భూముల సమస్య తీరలేదు ● గిరిజనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు ● నిజాం షుగర్ ఫ్యాక్టరీని 100 రోజుల్లో తెరుస్తానని పదేళ్లయినా తెరవలేదు ● ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఇక్కడి రైతులు ఓడించారు ● మేడిగడ్డ మూడేళ్లకే కుంగి పోయింది ● టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: సీఎం కేసీఆర్ రాసిపెట్టుకో కాంగ్రెస్ పార్టీకి 80 సీట్ల కంటే ఒక్క సీటు తగ్గదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నాడు దర్పల్లిలో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 3వ తేదీన లెక్క చూసుకో కేసీఆర్.. 80 కంటే ఒక్కటి తక్కువున్నా ఏ చర్యకైనా సిద్ధం. కేసీఆర్‌కు పదేళ్లు అవకాశం ఇచ్చారు. ఇక్కడ పోడు భూముల సమస్య తీరలేదు. గిరిజనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని 100 రోజుల్లో తీరుస్తానని పదేళ్లయినా తెరువలేదు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఇక్కడి రైతులు ఓడించారు. ఈ ప్రాంత రైతుల సమస్యలను బీఆర్ఎస్ నేతలు పట్టించుకోలేదు. బాజిరెడ్డి గోవర్ధన్ ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేసి వారి హక్కులను కాలరాశారు. అయ్య బక్కోడు.. కొడుకు తిరుగుబోతోడు. ప్రజలను ఆదుకోవాలంటే ఒక్కరూ ముందుకు రారు.ఎర్రజొన్న రైతులపై పెట్టిన కేసులు ఎత్తేయలేదు. పసుపు బోర్డు తెస్తానన్న గుండోడు ఎక్కడికో పోయిండు. నేను పాదయాత్ర చేసినప్పుడు ఈ ప్రాంత యువకులు నన్ను ఇక్కడి నుంచి పోటీ చేయమని అడిగారు. అధిష్ఠానం నన్ను కామారెడ్డిలో పోటీ చేయమని ఆదేశించింది అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఎవరు గెలుస్తారో రాష్ట్ర ప్రభుత్వం అదే వస్తుంది. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తాం. మేడిగడ్డ మూడేళ్లకే కుంగి పోయింది. మీరు కట్టిన ప్రాజెక్టులు చూపించి బీఆర్ఎస్ నేతలు ఓట్లు అడగాలి. మేము కట్టిన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు చూపించి ఓట్లు అడుగుతాం. ఇందిరమ్మ రాజ్యం అంటే గరీబోళ్ల రాజ్యం. బీఆర్ఎస్ అంటే దొరల రాజ్యం, దొంగల రాజ్యం. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తానని కేసీఆర్ ఊహాలోకంలో ఉంచారు. ఆయన మాత్రం 150 రూముల బంగ్లా కట్టుకున్నాడు. బోధన్ ఏసీపీకి చెప్తున్నా.. నీ నౌకరి నువ్వు చెయి.. బీఆర్ఎస్ కార్యకర్తలాగా చేయకు.. డిసెంబర్ 3వ తేదీ తర్వాత ఏమైతదో చూడు కేసీఆర్ అని రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. అబద్దాలు చెప్పి మోసం చేయడంలో సీఎం కేసీఆర్ తో ప్రపంచంలోనే ఎవరూ పోటీ పడలేరని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సెటైర్లు వేశారు. బుధవారం నాడు నారాయణ్ ఖేడ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...మీ ఉత్సాహం చూస్తోంటే నారాయణ్ ఖేడ్ గడ్డపై సంజీవరెడ్డి 50 వేల మెజారిటీతో గెలవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇందిరమ్మ రాజ్యంలో నారాయణ ఖేడ్‌ను అభివృఎద్ధి చేసే బాధ్యత మాది. బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టులను ఏడాదిలో పూర్తి చేస్తామని కేసీఆర్ చెప్పారు. కుర్చీ వేసుకుని కూర్చుని ప్రాజెక్టులు కడతామన్న కేసీఆర్ మందేసి ఫామ్ హౌస్‌లో పడుకున్నావా..? నల్లవాగు పూర్తి చేసి రైతులను ఆదుకుంటామని కేసీఆర్ మాట తప్పిండు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రత్యేక నిధులతో ఇక్కడి తండాలను అభివృఎద్ధి చేస్తాం. సర్పంచులకు బిల్లులు రావాలంటే నియోజకవర్గంలో భూపాల్‌రెడ్డిని బండకేసి కొట్టాలి. కేసీఆర్ తాత దిగొచ్చినా.. నారాయణ్ ఖేడ్, జహీరాబాద్ పార్లమెంటు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ధరణి తీసేస్తే మళ్లీ దళారి రాజ్యమే

**● అధికారంలోకి వస్తే పేదలకు ఇళ్ల స్థలాలు ● గెలిస్తే కదా రేవంత్ రెడ్డి సీఎం అయ్యేది ● అధికారం కోసం అర్రులు చాస్తున్న కాంగ్రెస్ ● దొంగ వాగ్దానాలతో జరభద్రం ● వాళ్లు తెలంగాణకు పట్టిన శని ● రేవంత్‌ను ఓడించండి ● తాండూరు, కోస్గి, పరిగి ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే పేదలకు ఇళ్ల స్థలాలు అందజేస్తామని సీఎం కేసీఆర్ తెలిపారు.తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్‌గా చేయడమే తన లక్ష్యమని తెలిపారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వికారాబాద్ జిల్లాలోని తాండూరు పట్టణం విలియమ్‌మూన్ స్టేడియం,కొడంగల్ నియోజకవ ర్గంలోని కోస్గి పట్టణంలో,పరిగి పట్టణంలోని జింఖానా గ్రౌండ్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు.తాండూరు సభలో తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి ఫైలెట్ రోహిత్ రెడ్డి,కోస్గి సభలో కొడంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి,పరిగి సభలో పరిగి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డిలను మరోసారి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఆయన తాండూరు,పరిగి సభలలో మాట్లాడుతూ ప్రజల దయవల్ల ఇప్పటికే రెండూ సార్లు సీఎం అయ్యామని,సాధించుకున్న తెలంగాణ ఆగం కావోద్దనేదు తన తాపత్రయమన్నారు.వచ్చే ఏడాది మిషన్ మోడ్‌లో పేదలకు ఇళ్లు నిర్మిస్తామన్నారు.ధరణి తీసేస్తే మళ్లీ దళారీ



రాజ్యం వస్తుందని అన్నారు. కాంగ్రెస్ ధరణి స్థానంలో భూ మాతను ప్రవేశపెడతామని చెబుతుందని అది భూ "మేత"అవుతుందని ఎద్దెవ చేశారు.రూ.200 ఉన్న ఫించన్‌ను రూ.2వేలే చేశామన్నారు.రైతుల బాగోగుల కోసం రైతుబంధు ప్రవేశపెట్టామని ఆయన తెలిపారు. మరోసారి అధికారంలోకి వస్తే రూ.16వేల రైతు బంధు ఇస్తామన్నారు. ధరణి తీసేస్తే రైతు బంధు,రైతు భీమా డబ్బులు ఎలా వస్తాయని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంటు వస్తోందని, పొరుగున ఉన్న కర్నాటకలో 5 గంటలే కరెంటు ఇస్తున్నారన్నారు.కరువు వలసలతో గత కాంగ్రెస్ హయంలో ఇబ్బం దులు ఎదుర్కోన్నామన్నారు. అలాంటి పరిస్థితులు నేడు తెలంగాణలో లేవని ఆయన స్పష్టం చేశారు.బీజేపీ నాయకులు వచ్చి మన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని వస్తే తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పట్టించారని తెలిపారు. అందుకే ఆయన ఏ పనులు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశానన్నారు. 3500 తండాలను గ్రామ పంచా యతీలు చేయడంతో లంబాడీ బిడ్డలే సర్పంచులుగా రాజ్యమేలుతు న్నారని ఆయన తెలిపారు. దాని వల్ల తాండూరు పరిధిలోని ప్రజలు చాలా మంది లబ్ధిపొందుతు న్నారన్నారు. బంజారా గౌవరానికి చిహ్నంగా బంజారాహిల్స్‌లో బంజారా భవన్ నిర్మించమన్నారు.బీఆర్ఎస్ కు మద్దతు తెలిపిన సేవాలాల్ సంఘానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.అనంతరం ఆయన కోస్గి సభలో మాట్లాడుతూ నేను ఇప్పటికీ వ్యవసాయం చేస్తున్నాని, రైతుల బాధలు నాకు తెలుసన్నారు. కాంగ్రెస్ నేతలకు వ్యవసాయం గురించి ఏమీ తెలియదని, రేవంత్ రెడ్డి ఏనాడైనా వ్యవసాయం చేశారా?పొలం దున్నారా? అందుకే ఇలా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని తెలిపారు. కొడంగల్ రేవంత్ రెడ్డి పెద్ద భూకబ్జదారుడని ఆయన ఆరోపించారు.రేవంత్ రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎలాంటి పనులు చేయలేదన్నారు. రేవంత్ నోరు తెరిస్తే గబ్బుని ఆయన టికెట్లు అమ్ముకున్నారని కాంగ్రెస్ నేతలే అంటున్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులపైకి రేవంత్ తుపాకీ పట్టుకొని వెళ్లారని ఆయన గుర్తు చేశారు.నీతి నియమం లేని వ్యక్తి రేవంత్ రెడ్డి రూ.50 లక్షలతో ఎమ్మెల్యేలను కొంటూ పట్టుబడిన ఆయన తీరును మీరంతా టీవీల్లో చూశారని పేర్కొన్నారు. దీని గురించి ఎవరైనా అడిగితే అలా దొరకడం ఆయనకు మెడల్ రావడంతో సమానం అని అంటున్నారని ఎద్దేవ చేశారు. ఇవన్నీ చేసిన రేవంత్ రెడ్డి మళ్లీ సత్యహరిశ్చంద్రుడిలా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కొడంగల్ సరిపోలేదని.. కామారెడ్డిలో నాపై పోటీకి వచ్చారని అన్నారు.రేవంత్ రెడ్డిని కొడంగల్లో చిత్తుగా ఓడించాలని, నేనే సీఎం అనేవాళ్లు కాంగ్రెస్‌లో 15 మంది ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే కదా రేవంత్ సీఎం అయ్యేది అన్నారు.రేవంత్ సీఎం అవుతాడని ఓట్లేస్తే కొడంగల్ పరిస్థితి మళ్లీ మొదటికే వస్తుందనిఇ ప్రజలు ఇవన్నీ గమనించాలన్నారు. కొడంగల్ పనిచేసే నరేందర్ రెడ్డి కావాలా? వట్టిమాటలు చెప్పే రేవంత్ రెడ్డి కావాలా? ప్రజలే తేల్చుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా ఎవరుంటే కొడంగల్ గౌరవం పెరుగుతుందో ప్రజలే నిర్ణయం తీసుకోవాలి ఆయన కోరారు. కావున ప్రజలు తాండూరులో ఫైలెట్ రోహిత్ రెడ్డిని, కొడంగల్‌లో పట్నం నరేందర్ రెడ్డిని, పరిగిలో కొప్పుల మహేష్ రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు.

సూర్య
విజయవాడ
గురువారం
23 నవంబర్ 2023



# సంపాదకీయం

editpage@suryaa.com

## విజ్ఞాన సమపార్జనకు పునాది 'వినే కళ' మాత్రమే..!

మనిషికి రెండు చెవులు ఉన్నప్పటికీ, నోరు మాత్రం ఒకటే ఉన్నది. అందుకే నోటితో మాటలు చెప్పడం కన్న చెవులతో వినడానికి రెట్టింపు ప్రాధాన్యం ఇవ్వాలి. వినే వాడిని అజ్ఞానిగా, చెప్పే వాడిని మహాజ్ఞానిగా భావిస్తున్నది నేటి డిజిటల్ సభ్యసమాజం. వినే వాడు జ్ఞాన విత్తుల్ని పోగు చేసుకుంటే, నిరంతరం మాట్లాడే వాడు తన పరిమిత జ్ఞానాన్ని పునశ్చరణ చేసుకుంటాడు. కమ్యూనికేషన్ ప్రక్రియలో వినడానికి 45 శాతం, మాట్లాడడానికి 30 శాతం, చదవడానికి 16 శాతం, రాయడానికి 9 శాతం విలువ ఇస్తారు. జ్ఞాన సమపార్జనకు ప్రథమ సోపానం 'వినడమనే కళ లేదా ఆర్ట్ ఆఫ్ హియరింగ్' మాత్రమే అని నమ్మాలి. సాధారణంగా వింటే మర్చిపోవటానికి ఎంతో సమయం పట్టదు. శ్రద్ధ, ఏకాగ్రతతో వింటే ఆ సమాచారమంతా ఎక్కువ కాలం గుర్తుండి మనల్ని మేధావుల వర్గంలో నిలుపుతుంది. ప్రతి విద్యార్థికి గురువు వివరించిన పాఠం వినడమే ముఖ్యం అని మనకు తెలుసు. వినే వాడు జ్ఞానాన్ని పోగు చేసుకుంటూ అజ్ఞానాన్ని తగ్గించుకుంటే, శ్రద్ధగా వినే అలవాటు లేని వాడు అజ్ఞానాన్ని మోస్తూ ఉంటాడు. చరిత్రలో అపార జ్ఞానిగా వెలుగొందుతున్న వారందరూ వినే కళలో నిష్ణాతులే. విషయ సంపన్నతకు మార్గాలుగా తెలిసిన వారి నుండి వింటూ తెలియని విషయాలను తెలుసుకోవడం, చదివి తెలుసుకోవడం ఉన్నాయి.

వినడమనే కళ కు నేర్చుకోవాలనే తపన, శ్రద్ధ, ఏకాగ్రత, ఓపికలతో ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. పూర్తిగా వినకముందే అడ్డుతగలడం మంచి లక్షణం కాదు. వినకడానికి ముందే ఒక అభిప్రాయానికి రావడం అజ్ఞానుల లక్షణం. కమ్యూనికేషన్ స్కిల్స్‌లో ప్రధానమైనది వినే కళ అని తెలుసుకోవాలి. కుటుంబం, వైవాహిక జీవితం, వృత్తి, బంధు మిత్రులు, సమాజంలో మానవ సంబంధాలు వినే కళ మీదనే ఆధారపడి ఉంటాయి. శ్రద్ధతో పూర్తిగా విన్న తర్వాత స్పందన తెలియజేయడం ఉత్తముల లక్షణం. ఏకాగ్రతతో వినడం వల్ల మాట్లాడిన వ్యక్తి దృష్టిలో ఉన్నత భావన, పూర్తి విషయ అవగాహన కలుగుతాయి. వినడాన్ని ఇష్టపడే వ్యక్తుల్లో బలమైన మానవ సంబంధాలు, నమ్మకం, మేధో వికాసం పెరుగుతాయి. సమాచార నైపుణ్యంలో వినడానికి మాత్రమే పెద్ద పీట వేశారు. వినడం అనే కళ ద్వారా ఇరువురి మధ్య పరస్పర గౌరవం, నమ్మకం, ఆశావహ సంబంధం లాంటివి ఏర్పడతాయి. సమర్థవంతంగా వినడమనే కళ ద్వారా సాధారణ వ్యక్తులు మహానుభావులుగా మారడం జరుగుతుంది. శ్రద్ధగా వినే వారిలో పలు వ్యక్తిత్వ వికాస సుగుణాలు అలవడతాయి. విషయ సమగ్ర అవగాహనకు వినే కళ దోహదపడుతుంది. వినే సందర్భంలో మధ్యలో మాట్లాడవద్దు. నిదానంగా వినడం, మాట్లాడే వారికి సహకరించడం, పరధ్యానాన్ని పారద్రోలడం, సహానుభూతిని కలిగి ఉండడం, ఓపికగా ఉండడం, నాకే తెలుసు అనే అహాన్ని త్యాగం చేయడం, పక్షపాత ధోరణిని వదలడం లాంటి సూత్రాలు వినే వారు అలవర్చుకోవాలి. తెలియని విషయాన్ని తెలుసు కోవడంతో పాటు తెలిసిన విషయంలో స్పష్టత కోరుకోవడానికి వినడమనే కళను వాడుకోవాలి.

కమ్యూనికేషన్ ప్రక్రియలో చెప్పడం, వినడం అనే రెండు ప్రధాన భాగాలు ఉంటాయని మనకు తెలుసు. వినే సందర్భంలో మన ఏకాగ్రత, ఓపికలతో పాటు భావోద్వేగాల ప్రదర్శన కూడా ముఖ్యమైనదే అని తెలుసుకోవాలి. మన ముఖ కవళికలు మన మానసిక స్థితిని వివరిస్తాయి. మనకు అర్థం అయ్యింది లేదా కానిది మన ముఖ కవళికలు ప్రదర్శిస్తాయి. ప్రశాంత వాతావరణం, అవాంతరాలు లేకపోవడం వినే కళ పెరగడానికి సహకరిస్తాయి. నాకు అంతా తెలుసు అనే అహంభావం మనిషిని అజ్ఞానం వైపు నడిపిస్తుంది. ఇద్దరు వ్యక్తుల మధ్య సత్సంబంధాలు, నమ్మకాలు, ఉన్నప్పుడు కమ్యూనికేషన్ లక్ష్యం పూర్తి అవుతుంది. వినే వ్యక్తులకు సహానుభూతి ఎక్కువగా ఉండాలి. వినడం వల్ల సమస్యల పరిష్కార నైపుణ్యాలు పెరుగుతాయి. వయసు పెరిగితే జ్ఞానం పెరిగినట్లు కాదని తెలుసుకుంటూ, చెప్పే వారి వయస్సును మరిచి వినడం నేర్చుకోవాలి. శ్రద్ధగా వినడంతో సంబంధాలు పటిష్ట పడడం, సమస్యలు పరిష్కరించబడడం, అపార్థాలు తొలగడం, రాబోయే పరిస్థితులను అంచనా వేయడం, విజ్ఞానవంతులు కావడం, నాయకత్వ లక్షణాలు పెరగడం, ఆశావహ సంస్కృతిని ప్రదర్శించడం, ఓపెన్ మైండెడ్‌గా ఉండడం, నిర్ణయాలు తీసుకునే లక్షణాలు పెరగడం, విజ్ఞాన సమపార్జన, మంచి పేరు ప్రఖ్యాతులు రావడం, సంక్షోభాలను అధిగమించడం లాంటి ప్రయోజనాలు ఒనగూడుతాయి.

ఆర్ట్ ఆఫ్ లిజనింగ్ ప్రక్రియలో చురుకుగా, శ్రద్ధగా, ఏకాగ్రతతో వింటూ ముఖ కవళికలతో పాటు స్పష్టమైన బాడీ లాంగ్వేజ్ ప్రదర్శించడం, సహానుభూతితో వినడం, విశ్లేషణాత్మకంగా/ క్రిటికల్‌గా/విమర్శనాత్మకంగా వినడం, స్పష్టత లేనపుడు సరైన ప్రశ్నలు అడిగి తెలుసుకోవడం, ముందుగానే ఒక అభిప్రాయానికి రాకపోవడం, చెప్పే వారిని ప్రోత్సహించే విధంగా వినడం, ఏకాగ్రత పట్టు తప్పినపుడు దీర్ఘ శ్వాసను తీసుకోవడం, కృతజ్ఞతా పూర్వకంగా వినడం, అర్థమైనట్లు ముఖ కవళికలు ప్రదర్శించడం లాంటివి ముఖ్య అంశాలుగా ఉంటాయి. చెప్పే వ్యక్తి గురువు అన్న భావనను సర్వదా కలిగి ఉంటే మంచిది.

వినడం అనేది జీవితాంతం ఓ యజ్ఞంగా కొనసాగాలి. సాగరమంత విజ్ఞానంలో మనకు ఓ తుంపర బింధువంత జ్ఞానం కూడా తెలియదని సదా భావించాలి. ఎప్పుడూ మాట్లాడే వాడు వాగుడుకాయ అని, సదా వినడానికి సిద్ధపడే వాడు విజ్ఞాన వివేకవంతుడు అని అర్థం చేసుకోవాలి. ఆర్ట్ ఆఫ్ లిజనింగ్‌ను జీవితాంతం కొనసాగిస్తూ, విన్న ప్రతి సారి తెలియని మరో విషయాన్ని తెలుసుకోవడానికి సిద్ధంగా ఉందాం. జీవితాంతం మంచి విద్యార్థిగా, జ్ఞాన దాహంతో మసలుకుందాం.

## ఈ సత్కారం ఓ బలమైన సంకేతం

మధ్యప్రదేశ్ లో ఓ ఆదివాసీ యువకుడిపై ఓ అనాగరికుడు మూత్ర విసర్జన చేసిన ఘటన పై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సరైన తీరులో స్పందించారు.ఘటనపై ఆగ్రహం వెలిబుచ్చడం తో బాటు బాధితుడిని ముఖ్యమంత్రి కార్యాలయానికి రప్పించి స్వయంగా కాలుకడిగి పశ్చాతాపం వెలిబుచ్చారని వార్త.ముఖ్యమంత్రి నుండి వచ్చిన ఈ సున్నితమైన ప్రతిస్పందన ఆ బాధితుడి గాయాల్ని కొంతైనా మాపగలదు.అదే సమయంలో హీనమైన నేరానికి పాల్పడ్డ అనాగరిక కుసంస్కారి పట్ల కఠినంగా వ్యవహరించాలి.ఇప్పటికైతే వాడిని అత్యాచార చట్టం క్రింద అరెస్టు చేసినట్లు వార్త.సామాజిక మాధ్యమాల్లో బుల్డోజర్లతో వాడి ఇంటిని కూల్చివేసినట్లు ఫోటోలు సర్క్యూలేట్ అవుతున్నాయి. బహుశా అది నిజం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రభుత్వం అలా చెయ్యడంలో అర్థం ఉండదు.ఒక వేళ చేసి వుంటే గనక అది రాజకీయ దాడులు,ప్రతిదాడులు.. వాటిలో పైచేయి సాధించడం లాంటి వేరే వ్యూహాలుండడం వల్ల అనుకోవాలి. ప్రజల్లో ఈ ఘటన నేపథ్యంలో పెల్లుబికిన ఆగ్రహావేశాల్ని దృష్టిలో పెట్టుకుని అయివుంటుంది.ఈ తాత్కాలిక,తక్షణ చర్యల్ని పక్కనపెడితే, అత్యాచార చట్టం సరైన రీతిలో అమలౌతుందన్న భరోసా ఈ కేసు ద్వారా అక్కడి ప్రభుత్వం నిరూపించాలి. దళిత,ఆదివాసీల పట్ల జరుగుతున్న నేరాలపై ప్రభుత్వం సీరియస్ గా ఉందన్న సందేశం పంపితే ఆ ప్రభావం బలంగా ఉంటుంది.అత్యాచార నిరోధక చట్టం అమలులో ప్రభావవంతంగా లేదు. మెజారిటీ కేసులు తుదిదశ చేరేటప్పటికి నిర్వీర్యం అయిపోతున్నాయి. పడుతున్న శిక్షలు తక్కువ.కేసు నమోదు నుండి దర్యాప్తు,, బలమైన సాక్ష్యాల సేకరణ,విచారణ,తీర్పు దశల దాకా అవాంతరాలెన్నో! బలహీనమైన బాధితుడు,బలమైన నిందితుడు ఉన్న కేసుల్లో ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించకపోతే చట్టాలున్నా ఫలితం ఉండదు.ఈ కేసులో చట్టం సరిగ్గా పనిచేసి ముద్దాయికి సత్వరం శిక్ష పడితే అది ఆ బాధితుడికి సాంత్వనమే కాదు సమాజానికి కూడా మంచి సంకేతమౌతుంది.ఇప్పుడు ఆ ముఖ్యమంత్రి చూపింది సరైన స్పందన.అయినా సంకేతప్రాయం. రేపు చూపాల్సింది చట్టం ద్వారా సత్వరం శిక్షపడడం.అప్పుడది స్ఫూర్తిదాయకం.

– డా. డి.వి.జి.శంకర రావు , మాజీ ఎంపీ,
పార్వతీపురం. 94408 36931.




# సమాఖ్య వ్యవస్థకు ఎంతటి దుర్గతి!

■ ఇంకా బ్రిటిష్ వాసనలు పోగొట్టుకోని వ్యవస్థలు ■ నిష్పక్షపాతంగా రాజ్యాంగ విధులు నిర్వహించాల్సిన గవర్నర్లు ■ కేంద్ర ప్రభుత్వానికి దాసులు గా వ్యవహరిస్తున్నతీరు తెన్నులు ■ గవర్నర్లు కీలుబొమ్మగా మారిపోతున్న వైనాలు ■ ఆక్రమంలోనే రాష్ట్రాలలో ఆర్టికల్ 356ను దుర్వినియోగం



సి.రామచంద్రయ్య
శాసనమండలి సభ్యులు
ఆంధ్రప్రదేశ్ శాసనమండలి

భారత రాజ్యాంగం ఆర్టికల్ 153 ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఒక గవర్నర్ ఉండాలి. ఆర్టికల్ 155 ప్రకారం గవర్నర్ నియామకాన్ని భారత రాష్ట్రపతి చేస్తారు. ఆర్టికల్ 156 ప్రకారం రాష్ట్రపతి అనుగ్రహం ఉన్నంత వరకు గవర్నర్ పదవిలో ఐదేళ్లపాటు కొనసాగుతారు. దీనినిబట్టి ఎవరికైనా ఏమి అర్థం అవుతుంది? గవర్నర్ పదవిలో ఉండే వారెవరూ కేంద్ర ప్రభుత్వానికి దాసులుగా ఉండాల్సిన అవసరం లేదనేకదా? ఇందుకు సంబంధించి మే 4, 1979న సుప్రీం కోర్టు ఓ కీలకమైన తీర్పు ఇచ్చింది. ఒక యజమాని (ఎంప్లాయర్)కి, ఒక ఉద్యోగి (ఎంప్లాయీ)కి ఉండే సంబంధం కేంద్ర ప్రభుత్వానికి గవర్నర్కు మధ్య ఉండదు. కేంద్ర ప్రభుత్వ అధీనంలో గవర్నర్ ఉండరు అని సుప్రీం కోర్టు డాక్టర్ రఘుకుల్ కేసులో చాలా స్పష్టంగా చెప్పింది. అంటే, 'గవర్నర్' అన్నది ఓ రాజ్యాంగబద్ధమైన పదవి. ఆ స్థానంలో ఉండేవారు రాజ్యాంగబద్ధమైన విధులను మాత్రమే నిర్వహించాలి. కానీ, ఆచరణలో అలా జరుగుతోందా?

స్వతంత్ర భారతంలో బ్రిటిష్ వాసనలు పోగొట్టుకోని వ్యవస్థలు అనేకం ఉన్నాయి. అందులో గవర్నర్ల వ్యవస్థ ఒకటి అని చెప్పుకోవడానికి ఎటువంటి మొహమాటం పడాల్సిన అవసరం లేదు. బ్రిటీష్ కాలంలో ప్రతి రాష్ట్రంలో గవర్నర్ల తరహాలోనే రెసిడెంట్ ఎజెంట్స్ ఉండేవారు. వారు బ్రిటీష్ పాలకులకు కీలుబొమ్మలుగా వ్యవహరించేవారు. బ్రిటీష్ వారు పోయాక కూడా వారు వదిలివెళ్లిన సంప్రదాయాల్ని అనేకం ఇంకా ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. ఆ కోవలోనిదే గవర్నర్ల వ్యవస్థ. ఈ వ్యవస్థ నిష్పక్షపాతంగా రాజ్యాంగ విధులు నిర్వహించి ఆదర్శప్రాయంగా నిలవాలని మన రాజ్యాంగ కర్తలు భావించారు. కానీ, ఆచరణలో జరిగిందేమిటి? గవర్నర్ల వ్యవస్థను కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే, వారు దుర్వినియోగం చేసిన దృష్టాంతాలు అనేకం ఉన్నాయి. కేంద్రం ఏమిచెబితే అది, ఏమి కోరితే దానిని అమలు చేసే తమ సొంత మనుషుల్ని గవర్నర్లుగా ఎంపిక చేయడం కేంద్రంలో అధికారంలో ఉన్న వారికి రివాజుగా మారింది. గవర్నర్ల నియామకంలో పాటించవలసిన మార్గదర్శకాలను, విధివిధానాలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరించడం గత ఏడున్నర దశాబ్దాల స్వతంత్ర భారతంలో అడుగడుగునా కనిపిస్తుంది. గవర్నర్ను కీలుబొమ్మగా చేసుకొని ఆయా రాష్ట్రాలలో ఆర్టికల్ 356ను దుర్వినియోగ పరిచి ప్రజా ప్రభుత్వాలను కూలగొట్టిన సంఘటనలు అనేకం. కేరళ కమ్యూనిస్టు యోధుడు ఇఎంఎస్ నంబూద్రిపాద్ మొదలుకొని ఆంధ్రప్రదేశ్లో ఎన్.టి.రామారావు వరకు గవర్నర్ బాధితులు ఎందరో ఉన్నారు.

గవర్నర్ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగపర్చడం శ్రీమతి ఇందిరా గాంధీ దేశ ప్రధానిగా ఉన్నప్పుడు ఎక్కువగా జరిగింది. కేంద్ర, రాష్ట్రాల మధ్య ఉండే సంబంధాల సమతుల్యతపై అధ్యయనం చేసి నివేదిక అందించేందుకు 1983లో ఏర్పాటయిన జస్టిస్ రాజేందర్ సింగ్ సర్కారియా ఐదేళ్ల తర్వాత 1988లో కేంద్రానికి సమర్పించిన సమగ్ర నివేదికలో గవర్నర్ల నియామకం, వారి పనితీరుపై స్పష్టమైన సూచనల్ని చేసింది. నిజానికి సర్కారియా కమిషన్ కంటే ముందు.. 1969లో అప్పటి తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం రాజమన్నార్ కమిటీని ఏర్పాటుచేసి కేంద్ర-రాష్ట్ర సంబంధాల మెరుగుదలపై నివేదిక ఇవ్వాలని కోరింది. రాజమన్నార్ కమిటీ చాలా స్పష్టంగా "గవర్నర్ నియామకంలో తప్పనిసరిగా రాష్ట్ర క్యాబినెట్ సంప్రదింపులు జరపాలి" అని చెప్పింది. కానీ, రాజమన్నార్ కమిటీ రికమండేషన్లను కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదు. ఆ తర్వాత దాదాపు 2 దశాబ్దాల అనంతరం, సర్కారియా కమిషన్ కూడా గవర్నర్ల నియామకంలో రాష్ట్ర క్యాబినెట్లతో సంప్రదింపులు అవసరం అని పేర్కొంది. కానీ, కేంద్రంలో ఎవరున్నా గవర్నర్లను ఏకపక్షంగా నియమించే సంప్రదాయమే కొనసాగుతోంది. ఫలితంగానే దేశంలో మరోసారి కొన్ని రాష్ట్రాల గవర్నర్ల వ్యవహారశైలి సుప్రీం కోర్టుకు ఎక్కి, సదరు వివాదాస్పద గవర్నర్లను సుప్రీం కోర్టు తలంటాల్సి వచ్చింది. పరిధి గుర్తెరిగి నడుచుకోమని సాక్షాత్తూ అత్యున్నత పదవిలో ఉండే వ్యక్తికి సర్వోన్నత న్యాయస్థానం హితవు పలకడం అంటే, అది గవర్నర్కు ప్రత్యక్షంగా, గవర్నర్ ద్వారా తమ రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకొనేందుకు ప్రయత్నించే కేంద్రంలోని పెద్దలకు పరోక్షంగా హెచ్చరిక చేసినట్లేనని చెప్పాలి. నిజానికి సుప్రీం హితవు ప్రజా ప్రభుత్వాలతో రాజ్యాంగ విరుద్ధంగా, పరిధిదాటి పనిచేస్తున్న గవర్నర్లందరికీ వర్తిస్తుంది.

ఇటీవలికాలంలో పంజాబ్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల గవర్నర్ల వ్యవహారశైలి దుమారం రేపుతోంది. కొన్ని నెలల క్రితం తమిళనాడు గవర్నర్-ఆ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన గవర్నర్ ప్రసంగ పాఠాన్ని తనే సొంతంగా మార్పులు చేర్పులు చేసి అసెంబ్లీలో ప్రసంగించడం కలవరం రేపింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా సభలో ప్రసంగించే ఉపన్యాసాన్ని రాష్ట్ర ప్రభుత్వమే రూపొందించి ముందుగా గవర్నర్కు పంపుతుంది. అందులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే గవర్నర్ తగిన సూచనలు చేయొచ్చు. అందుకు అనుగుణంగా ఉపన్యాసంలో మార్పులు చేశాక, తుది మెరుగులుదిద్ది మళ్లీ గవర్నర్ వద్దకు పంపుతారు. కానీ, గతంలో ఎన్నడూలేని విధంగా, కొత్త సంప్రదాయానికి తెరలేపుతూ తమిళనాడు గవర్నర్ ఆర్. ఎన్.రవి గవర్నర్ ప్రసంగాన్ని పూర్తిగా మార్చివేశారు. అలాగే, కొన్ని బిల్లుల్ని ఆమోదించకుండా తిప్పిపంపారు. ఇక పంజాబ్ గవర్నర్ అయితే, రాష్ట్ర అసెంబ్లీని సమావేశపర్చాలని ఆ రాష్ట్ర క్యాబినెట్ తీర్మానించినా అందుకు ఆయన అనుమతి ఇవ్వలేదు. దీనిపై పంజాబ్ ప్రభుత్వం విధిలేని పరిస్థితులలో సర్వోన్నత న్యాయస్థానం గడప తొక్కింది. శాసనసభ నిర్వహణకు సంబంధించిన అధికారాలు అసెంబ్లీ స్పీకర్కు ఉండగా, వాటి నిర్వహణలో మీకు అభ్యంతరం ఏమిటి అని పంజాబ్ గవర్నర్ భన్వర్లాల్ పురోహిత్ తీసుకున్న చర్యను సుప్రీం కోర్టు తప్పు పట్టింది. అంతేకాదు.. "మీరు నిప్పుతో చెలగాటమాడుతున్నారు" అని తీవ్రస్వరంతో సుప్రీం కోర్టు గవర్నర్ పట్ల తన అసంతృప్తిని వ్యక్తం చేసింది.

రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్కు మధ్య ఉండాల్సిన సుహృద్భావ వాతావరణం స్థానంలో రాజకీయ వైరం నెలకొని వారు ఎడమొఖం పెడమొఖంగా మారిన ఉదంతాలు గతంలో కోకొల్లలు. గవర్నర్ల రాజ్యాంగ అతిక్రమణలపై పార్లమెంట్ ఉభయ సభలలో ఎన్నో సందర్భాలలో వాడీవేడీగా చర్చోపచర్చలు జరిగాయి. గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిదని, దానిని రద్దు చేయాలన్న డిమాండ్లు సైతం విన్పించాయి. ఆశ్చర్యం ఏమంటే, గవర్నర్ వ్యవస్థ వల్ల లోగడ ఇబ్బందులు ఎదుర్కొన్న భారతీయ జనతా పార్టీ.. కేంద్రంలో అధికారంలోకి వచ్చాక తర్వాత "మేము సైతం" అంటూ కాంగ్రెస్ పార్టీ తరహాలోనే గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగపర్చడమే చర్చనీయాంశం. అటల్ బిహారీవాజ్ పేయి ప్రధానిగా ఉండగా ఇటువంటి వివాదాలు చేటు చేసుకొన్న దాఖలాలు లేవుగానీ, 2014లో నరేంద్రమోదీ నేతృత్వంలో అధికారం చేపట్టిన ఎన్డీఏ ఈ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో గవర్నర్లను తమ ఇష్టానుసారం బీజేపీయేతర ప్రభుత్వాలపై సవారీ చేయిస్తున్న తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోంది. ముఖ్యంగా బిల్లుల విషయంలో తమకులేని అధికారాలను ఆపాదించుకొని గవర్నర్ వాటిని ఆమోదించకుండా తొక్కి పెట్టడంతోనే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. కొందరు గవర్నర్లు పోషిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక చర్యల్ని సర్వోన్నత న్యాయస్థానంలో ప్రశ్నించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవడం దేశంలో సమాఖ్య వ్యవస్థకు పట్టిన దుర్గతిగా రాజ్యాంగ నిపుణులు అభివర్ణించడంలో అతిశయోక్తి ఏమీ లేదు. ఈశాన్య రాష్ట్రాలకు సంబంధించి కొన్ని అంశాలలో గవర్నర్లకు రాజ్యాంగం కొన్ని ప్రత్యేక అధికారాలు కట్టబెట్టిన మాట నిజం. గవర్నర్ తన విచక్షణాధికారాలు ఉపయోగించి నిర్ణయాలు తీసుకొనే స్వేచ్ఛ రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ ప్రకారం దఖలు పడింది. కానీ, రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన బిల్లులను సుదీర్ఘకాలం ఆమోదించకుండా లేదా తిప్పిపంపకుండా తొక్కి పెట్టడానికి గవర్నర్కు హక్కు లేదు. బిల్లులను పునఃపరిశీలించమని కోరే అధికారం ఉన్నప్పటికీ దానిని వినియోగించకపోవడం అంటే అర్థం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడమే.

కాగా, తమ ప్రభుత్వానికి సహకరించని గవర్నర్ పట్ల రాష్ట్ర ప్రభుత్వాలు అనుచితంగా ప్రవర్తిస్తూ కక్షతీర్చుకొంటున్న ఉదంతాలు కూడా చోటుచేసుకొంటున్నాయి. గవర్నర్కు ఇవ్వాల్సిన ప్రోటోకాల్ పాటించకపోవడం మొదలుకొని, అసలు గవర్నర్ లేకుండానే శాసన సభ సమావేశాలు నిర్వహించుకొనేందుకు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధపడుతున్నాయి.ఈ మొత్తం వ్యవహారం భారతదేశ ప్రజాస్వామ్యానికి తలవంపులు తెస్తున్నాయి. ఒకవైపు దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో అద్భుతంగా ముందుకు సాగిపోతోందనిబీ చంద్రయాన్, సూర్యయాన్లతో ప్రపంచంలోనే భారతదేశ ప్రతిష్ట ఆకాశాన్నంటుతోందని కేంద్రం జబ్బలు చరుచుకొంటే ఉపయోగం ఏమిటి? ప్రజాస్వామ్య విలువల పతనంలో దేశం పాతాళంలోకి శీఘ్రగతిన ప్రయాణిస్తున్నప్పుడు

# ఏపి కమలం పార్టీ నేతల మౌనం వెనుక?

■ పురందేశ్వరి తీరుపై ఆగ్రహంగా ఉన్న నేతలు ■ వైసిపిపై ఈగ వాలనివ్వని నేతలు ఇప్పుడు ఎక్కడ? ■ ఏపి అధినేత్రిపై అధికార పార్టీ వ్యక్తిగత దాడులు ■ అయినా స్పందించని పార్టీ వర్గాలు ■ ఎన్నికల వేళ కిరణ్‌కుమార్ రెడ్డి సైతం మౌన ముద్ర ■ ఎక్కడా తెలంగాణ ప్రచారంలో కనిపించని మాజీ సిఎం ■ కిరణ్ వస్తే ఓట్లు గల్లంతవుతాయని భావిస్తున్నారా?

బత్తుల వెంకట రమణ
94407 40015



ఏపీ బిజేపి అధ్యక్షురాలిగా పురందేశ్వరి బాధ్యతలు స్వీకరించాక అధికార వైసిపితో ఇన్నాళ్లు అంటకాగిన నేతలకు కాస్త చెక్ పడిందనే చెప్పాలి. అమె ఇసుక, మద్యం ఇలా అనేక అంశాలపై ఆధారాలను సేకరించడంతో పాటు వాస్తవాలను జనంముంగిట ఉంచే పేరుతో క్షేత్రస్థాయిలో తిరుగుతూ ముఖ్యంగా అధికార పార్టీ వైసీపీని టార్గెట్ చేసుకుని అనేక విమర్శలు చేస్తూ ఇరుకుని పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన నిధుల విషయంపైన ఏపీ ప్రభుత్వం చేస్తున్న అప్పుల పైన పురందరేశ్వరి విమర్శలు, ఫిర్యాదులు చేస్తూ వైసిపి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతున్నారు. దీంతో వైసిపి కూడా రంగంలోకి దిగి పురందరేశ్వరుని టార్గెట్ చేసుకుంది. వ్యక్తిగత విమర్శలు మొదలుపెట్టింది .టిడిపికి మేలు చేసే విధంగా పురందరేశ్వరి వ్యవహరిస్తున్నారని, బావ కళ్ళలో ఆనందం చూసేందుకు పురందరేశ్వరి వైసీపీని మాత్రమే టార్గెట్ చేసుకుని విమర్శలు చేస్తున్నారని వైసిపి ఆరోపిస్తోంది.

తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తుండడం పై పురందరేశ్వరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వైసిపి నాయకులను మరింతగా టార్గెట్ చేసుకుంటున్నారు.ఇంత జరుగుతున్నా, ఏపీ బీజేపీ నేతలు పెద్దగా స్పందించకపోవడం , ఆ పార్టీలోనే కీలక నేతలుగా ఉన్నవారు పూర్తిగా సైలెంట్ అవ్వడం వంటి వ్యవహారాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

ఏపీ బీజేపీ అధ్యక్షునిగా ఉన్న సోము వీర్రాజును హఠాత్తుగా తప్పించిన తర్వాత పార్టీ హైకమాండ్ దగ్గుబాటి పురందేశ్వరిని పార్టీ అధ్యక్షురాలిగా ప్రకటించింది. ఆమె బాధ్యతలు తీసుకున్న తర్వాత కొత్త కార్యవర్గాన్ని నియమించారు. జిల్లాల అధ్యక్షులు సహా అధికార ప్రతినిధులు అందర్నీ మార్చేశారు. అప్పట్నుంచి పార్ట స్తబ్దుగా మారిపోయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. పార్టీలో ముందుగా ఉన్న సీనియర్ నేతలందరూ సైలెంట్ అయిపోయారు. పురందేశ్వరి ఏకపక్ష తీరును జీర్ణించుకోలేకపోతున్నారని చెబుతున్నారు. పార్టీ గెలుపోటములతో సంబంధం లేకుండా.. కష్టపడుతూ వస్తున్న వారందరూ ఇప్పుడు పార్టీ అంశాలపై ఏమి చేయాలని అంతర్గత చర్చలు జరుపుతున్నారు. సీనియర్లు ఇప్పుడు ఆమె వ్యహరసైలిపై నోరెత్తలేకపోతున్నారు. గతంలో గట్టిగా తమ పార్టీ వాయిస్ వినిపించేవారంతా మ్యూట్ మోడ్ లోకి వెళ్లిపోయారు. సోము వీర్రాజు కూడా పెద్దగా నిరాశకు గురి కాలేదు. పురందేశ్వరి నాయకత్వంలో పని చేస్తామన్నారు. అయితే కమిటీలు నియమించిన తర్వాత వారి సూచనలు ఏవీ పరిగణనలోకి తీసుకోకపోవడం.. బీజేపీ కోసం సీరియస్ గా పనిచేసే నేతలను కూడా పక్కన పెట్టడంతో సమస్య ఏర్పడిందని చెబుతున్నారు. సీనియర్ నేతలు పురందేశ్వరి తీరు బీజేపీకి మేలు చేసేదిలా లేదని సైలెంట్ అయిపోయారంటున్నారు. అందర్నీ కలుపుకుని పోక పోవడం వల్లనే సమస్య ఏర్పడిందని చెబుతున్నారు.

నిజానికి మొదటి నుంచీ బిజెపిలో గ్రూపు రాజకీయాలు కొత్తేమీ కాదు. గతంలో ఏపీ బిజెపి అధ్యక్షుడిగా పనిచేసిన కన్నా లక్ష్మీనారాయణకు చాలామంది నేతలు సహాయ నిరాకరణ చేసేవారు .అసలు కాంగ్రెస్ లో సుదీర్ఘకాలం పనిచేసిన వ్యక్తికి ఏపీ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు ఎలా అప్పగించారు అంటూ బహిరంగంగానే ఫైర్ అయ్యేవారు. ఇక ఆయన తర్వాత బాధ్యతలు స్వీకరించిన సోము వీర్రాజు ఆర్ఎస్ఎస్ నేపథ్యం నుంచి వచ్చినవారే .ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోను ఏపీ బీజేపీ రెండు వర్గాలుగా ఉండేది. చాలామంది నేతలు సోమ వీర్రాజుకు సహాయ నిరాకరణ చేసేవారు .ఇక ఆయన తర్వాత బాధ్యతలు స్వీకరించిన పురందరేశ్వరి విషయంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది.పురందరేసరికి మద్దతుగా నిలబడుతూ ఆమెపై పార్టీ పరంగాను, వ్యక్తిగతంగాను చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టే విషయంలో పార్టీ నాయకులు ఎవరు అంతగా స్పందించడం లేదు.బిజెపి కీలక నేతలుగా ఉన్న విష్ణువర్ధన్ రెడ్డి, విష్ణు కుమార్ రాజు, సత్య కుమార్ , సోము వీర్రాజు ఇలా చాలామంది నేతలే సైలెంట్ అయిపోవడం తో అసలు ఏపీ బీజేపీలో ఏం జరుగుతోంది అనే చర్చ తెరపైకి వచ్చింది.

ఇటు ఎక్కడైనా పనిచేసేందుకు సిద్ధమంటూ పార్టీలో చేరిన మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఇప్పుడు కనిపించకుండా పోయారు. అందునా తెలంగాణ ఎన్నికల సమయంలో ఆయనను తెలంగాణ ఎన్నికల కోసమే పార్టీలోకి తీసుకున్నారని ప్రచారం జరిగింది. . సీమాంధ్ర ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆయన ఉపయోగపడతారని కమలం పార్టీ అంచనా వేసి మరి అక్కున చేర్చుకుంది. ఆయన వల్ల కొన్ని ఓట్లు అయినా రాకపోతాయా? అని భావించి మరీ కిరణ్ కుమార్ రెడ్డికి కండువా కప్పేసింది. ప్రధాని మోదీ వచ్చినప్పుడు కూడా ఆయన స్వాగతం పలుకుతూ ఎయిర్‌పోర్టులో కనిపించడంతో ఇక కాంగ్రెస్ లో కొన్నేళ్లు పాటు ఉన్నా సైలెంట్ గా ఉన్న కిరణ కుమార్ రెడ్డి బీజేపీలో చేరిన తర్వాత యాక్టివ్ అవుతారని భావించారు. అయితే ఆయన ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేయడంతో ఇటు తెలంగాణకు, అటు ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ఎన్నికలకు బాగా పనికొస్తాడని, పనిమంతుడని నమ్మి పార్టీలో చేర్చుకున్నారు. పైగా మాజీ ముఖ్యమంత్రి అన్న ట్యాగ్ మెడకు వేలాడుదీసుకుని తిరుగుతుండటం కూడా ఆయనకు ప్లస్ పాయింట్ అయింది. ఆయన పార్టీలో చేరితే రెడ్డి సామాజికవర్గం ఓటర్లు కమలం వైపు చూస్తారని భావించారు. కానీ కిరణ్ కుమార్ రెడ్డి వల్ల తెలంగాణలో లాభం కంటే నష్టమే ఎక్కువ అని గ్రహించినట్లుంది. అందుకే ఆయనను ఈ ఎన్నికలకు దూరం పెట్టినట్టే కనిపిస్తోంది.

గత కొద్ది రోజులుగా ఆయన తెలంగాణలో ఎన్నికల ప్రచార హెూరు ఇంత జరుగుతున్నా కనిపించడం మానేశారు. పోనీ తెలంగాణలో ఆయనపై వ్యతిరేకత ఉంది కదా? అనుకుంటే... ఏపీ బీజేపీలోనైనా యాక్టివ్ గా ఉండాలి కదా? మరి అక్కడ కూడా ఎందుకు కనిపించడం మానేశారన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అప్పుడెప్పుడె పార్టీలో చేరాక ఒక మీడియా సమావేశం పెట్టి న ఆయన తర్వాత బీజేపీ అధ్యక్షురాలు పురంద్రీశ్వరి బాధ్యతలను చేపట్టే సమయంలో ఒక లుక్ వేసి వెళ్లిపోయారు. ఇక అంతే ఆయన అడ్రస్ లేదు. హైదరాబాద్ లోనే ఉంటున్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఇక్కడా, అక్కాడ కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఆయనను అసలు పార్టీలోకి ఎందుకు తీసుకున్నట్లు అన్న చర్చ మొదలయింది.

ఇక తెలంగాణలో పార్టీ కార్యాలయంలో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని చూడగానే విజయశాంతి గుర్రుగా చూశారు. సమైక్య వాది మన పార్టీలోకి రావడమేంటని కస్సుమన్నారు. ఆమె వేదికపైకి ఎక్కకుండానే వెళ్లారు. తెలంగాణ ద్రోహులను పార్టీలోకి తీసుకున్నందుకు తాను వేదికపైకి వెళ్లలేదని చెప్పడమే కాకుండా చివరాకరికి పార్టీని వీడి కాంగ్రెస్ పంచన చేరారు. స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్న రాములమ్మకు అందుతో స్థానం దక్కలేదనుకోండి అది వేరే సంగతి. అలా తెలంగాణలో ఆయన రాక లాభం కాకుండా నష్టమే తెచ్చిందనటంలో సందేహం లేదెవ్వరికీ. పోనీ సమైక్యాంధ్ర కోసం పోరాడిన ఏపీలోనైనా ఆయన కాలు కదుపుతారునుకుంటే అది కమలనాథులకు అత్యాశే మిగిలింది. కదలడు.. వదలడు... అన్న తరహాలో ఆయన ఏ పార్టీలో ఉన్నా వ్యవహరిస్తుండటంతో రాజకీయంగా వ్యక్తిగతంగా నష్టపోతురన్నారన్నది సామాన్యకార్యకర్తలలో కూడా కనిపిస్తోంది. కాదు వినిపిస్తోంది. ఇలాంటి సమయంలో పార్టీని బలోపేతం చేద్దామన్న ఆలోచన కంటే.. తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఉండి పొత్తులు పెట్టుకునేందుకు పని చేస్తున్నారని.. పార్టీ హైకమాం డ్ దృష్టికి ఈ విషయాలన్ని తీసుకెళ్లాలని.. సీనియర్ నేత లంతా ప్రయత్నిస్తున్నట్లుగా చెబుతున్నారు. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల ఎన్నికలప్రచారంలో బీజేపీ అగ్రనేతలు బిజీగా ఉన్నారు. డిసెంబర్ మూడో తేదీ తర్వాత.. ఏపీ బీజేపీ పంచాయతీని హైకమాండ్ ముందు పెట్టి పార్టీని కాపాడాలని కోరాలని సీనియర్లు భావిస్తున్నట్లుగా చెబుతున్నారు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.




# గెహ్లోట్ ఇక ఎన్నటికీ సిఎం కాలేరు



● అసలు కాంగ్రెస్ ప్రభుత్వమే రాదు ● ప్రధాని మోడీ జోస్యం ● రాజస్థాన్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల వర్షం
● యువత కలలను కల్లలు చేసిన ప్రభుత్వం ● ప్రభుత్వ నియామకాల్లో 'స్కామ్‌లు'
● దుంగార్‌పూర్ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగం

జైపూర్ : రాజస్థాన్‌లోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం తీవ్ర స్థాయిలో విమర్శల వర్షం కురిపించారు. రాష్ట్రంలో అశోక్ గెహ్లోట్ సారథ్యంలో ప్రభుత్వం ఇప్పుడే కాదు మరి ఎన్నడూ ఏర్పాటు కాదని మోడీ జోస్యం చెప్పారు. దుంగార్‌పూర్ జిల్లాలోని సగ్వారా ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, 'మావ్‌జీ మహారాజ్ ఆశీస్సులు తీసుకున్న తరువాత నేను ధైర్యంగా ఒక జోస్యం చెబుతున్నాను.

ఈ పవిత్ర భూమి శక్తి వల్ల నా మనస్సుకు ఈ భావన వచ్చింది. మావ్‌జీ మహారాజ్ నుంచి క్షమాపణలు కోరడం ద్వారా ఈ సాహసం చేస్తున్నాను. నేను చెబుతున్నది రాజస్థాన్ ప్రజలు రాసుకోవాలి. అశోక్ గెహ్లోట్ ప్రభుత్వం ఇక ఎన్నటికీ రాజస్థాన్‌లో ఏర్పాటు కాదన్నది నా జోస్యం' అని పేర్కొన్నారు. పేపర్ లీక్ అంశంపై గెహ్లోట్ ప్రభుత్వాన్ని మోడీ దుయ్యబట్టారు. ప్రభుత్వ దారుణ విద్యా విధానాల కారణంగా యువత కలలు కల్లలయ్యాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వ నియామకాలు అన్నిటిలో 'కుంభకోణాలకు' రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతున్నదని కూడా మోడీ ఆరోపించారు.

సంక్షేమ పథకాల విషయంలో కాంగ్రెస్‌పై ప్రజలు ఆశలు నీరు కారిపోయాయని, తాను ఇచ్చే గ్యారంటీలతో వారిలో తిరిగి ఆశలు చిగురిస్తాయని మోడీ చెప్పారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజటకు ఆయన పిలుపు ఇచ్చారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ అమలు కావడానికి కాంగ్రెస్‌కు అధికార చ్యుతి కలిగించడం ముఖ్యమని మోడీ స్పష్టం చేశారు.

## వివాదంలో బ్రిటన్ ప్రధాని సునాక్



లండన్ : బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ వివాదంలో చిక్కుకున్నారు. కరోనా మహమ్మారి సమయంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రెండవసారి లాక్‌డౌన్ విధించడం కంటే కొంత మంది చనిపోవడానికి అనుమతి ంచడమే మంచిదని సునాక్ వ్యాఖ్యానించారనే వార్తలు బ్రిటన్‌లో దుమారం రేపుతున్నాయి. నాటి ప్రధాని బోరిస్ జాన్సన్ ప్రధానిగా ఉండగా దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించాలా? వద్దా? అనే అంశంపై జరిగిన సమావేశంలో సునాక్ ఈ వ్యాఖ్యలు చేశారని మాజీ చీఫ్ సైంటిఫిక్ అడ్వైజర్ పాట్రిక్ వాలెన్స్ తెలిపారు. ఈ మేరకు డైరీ ఎంట్రీని విచారణకు సమర్పించారని రిపోర్టులు పేర్కొ ంటున్నాయి. నాటి ప్రధాని బోరిస్ జాన్సన్ సీనియర్ సలహాదారు డొమినిక్ కమ్మిన్స్ ఈ విషయాన్ని తనకు చెప్పారని వాలెన్స్ పేర్కొన్నట్టు సమాచారం. కాగా, తాజాగా బయటపడిన సునాక్ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రకంపనలు రేపుతున్నాయి. కాగా, 2020 మే 4న సమావేశం జరిగిందని, దానికి సంబంధించిన డైరీ ఎంట్రీని అక్టోబర్ 25న అందజేశారని రాయిటర్స్ రిపోర్ట్ పేర్కొంది. అయితే, ఈ వివాదంపై ప్రధాని రిషి సునాక్ ఇంత వరకు స్పందించలేదు. సాక్ష్యాధా రాలను సమర్పించిన తరువాతే దీనిపై సునాక్ ప్రకటన చేసే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. కరోనా వల్ల ఒక్క బ్రిటన్‌లోనే ఏకంగా 2,20,000 మంది ప్రాణాలు కోల్పోయారు.

## కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ఓకే



జెరూసలెం : ఇజ్రాయెల్, హమాస్ మధ్య నలభై ఆరు రోజుల నుంచి సాగుతున్న యుద్ధానికి స్వల్ప విరామం ప్రకటించేందుకు ఇజ్రాయెల్ క్యాబినెట్ అంగీకరించింది. నాలుగు రోజుల పాటు కాల్పుల విరమణ పాటించేందుకు ఆమోదం తెలిపింది. అయితే, ఇది తాత్కాలిక విరామమేనని, యుద్ధాన్ని ఎటువంటి పరిస్థితులలోను ఆపేది లేదని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. హమాస్ మిలిటెంట్లను తుదముట్టించాలనే లక్ష్యంలో ఎటువంటి మార్పూ లేదని ఆయన ప్రకటించారు. కాల్పుల విరమణకు ప్రతిగా తమ వద్ద ఉన్న బందీలలో 50 మందిని విడుదల చేసేందుకు హమాస్ మిలిటెంట్లు ఒప్పుకున్నారు. రెండు వర్గాల మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా రోజూ పది మంది చొప్పున బందీలను విడుదల చేయాలని, నాలుగవ రోజు 20 మందిని విడుదల చేయాలని ఇజ్రాయెల్ పెట్టిన షరతుకు హమాస్ మిలిటెంట్లు అంగీకరించారు. బుధవారం ఉదయం హమాస్ విడుదల చేసిన స్టేట్‌మెంట్ ప్రకారం, ఇజ్రాయెల్ జైళ్లలో మగ్గుతున్న 150 మంది పాలస్తీనియన్లకు విముక్తి కలగనున్నదని తెలిపారు. దీనితో పాటు రిలీఫ్ మెటీరియల్ తీసుకువచ్చిన ట్రక్కులను గాజాలోకి అనుమతించేలా రెండు వర్గాల మధ్య ఒప్పందం కుదిరినట్లు సమాచారం. కాగా, ఖతార్, అమెరికా మధ్యవర్తిత్వం వహించి హమాస్ మిలిటెంట్లు, ఇజ్రాయెల్ మధ్య ఈ ఒప్పందం కుదిర్చాయి.

## మోడీ మ్యాచ్ చూడడం వల్లే

# భారత్ ఓడింది : రాహుల్

● భారత జట్టు గెలిచే మ్యాచ్‌ను ఓడిందన్న రాహుల్
● ఓ చెడు శకునం స్టేడియంలో మ్యాచ్ చూడడం వల్లేనని తీవ్ర విమర్శ ● రాహుల్ మతి స్థిమితం కోల్పోయారన్న బీజేపీ



న్యూఢిల్లీ : ప్రపంచ కప్ టోర్నమెంట్ ఫైనల్‌లో భారత జట్టు ఓటమిపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదం అయ్యాయి. మ్యాచ్‌ను వీక్షించేందుకు మోడీ స్టేడియానికి రావడం వల్లే జట్టు ఓటమి పాలైందని ఆయన విమర్శించారు. ఇండియా దాదాపు ప్రపంచ కప్‌ను గెలుచుకుందని, కాకపోతే ఒక చెడు శకనం వారిని ఓడిపోయేలా చేసిందని మోడీని ఉద్దేశిస్తూ రాహుల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. టీవీల్లో ఈ విషయం చూపించరని, కానీ దేశ ప్రజలకు అది తెలుసు అని రాహుల్ అన్నారు. రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జాలోర్‌లో జరిగిన కాంగ్రెస్ సభలో రాహుల్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. మన జట్టు గెలిచేదేనని, కానీ, ఒక చెడు శకనం మ్యాచ్‌కు రావడం వల్ల మనోళ్లు ఓడిపోయారని రాహుల్ వ్యాఖ్యానించారు. రాహుల్ వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అంతే స్థాయిలో స్పందించింది. ఆయన వ్యాఖ్యలు సిగ్గుచేటు అని, అవమానకరమని, ఖండించదగినవని బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. రాహుల్ మానసిక అస్థిరతకు ఆయన మాటలు అద్దం పడుతున్నాయని కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ విమర్శించారు.

## తిరుమల సమాచారం

### రేపు శ్రీవారి ఆలయంలో

# కైశికద్వాదశి ఆస్థానం



తిరుమల మేజర్ న్యూస్ : కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానం జరుగనుంది. ఈ ఉత్సవ నేపథ్యంలో స్వామివారికి ప్రాతఃకాలంలో నిర్వహించే సుప్రభాతం, తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు, తెల్లవారుజామున 4.45 నుండి 5.45 గంటల లోపు తిరుమాడ వీధులలో ఊరేగిస్తారు. అనంతరం ఆలయం లోపల ఉదయం 6 నుండి ఉదయం 7.30 గంటల వరకు కైశికద్వాదశి ఆస్థానాన్ని పురాణపారాయణం ద్వారా ఘనంగా నిర్వహిస్తారు. పురాణాల ప్రకారం కైశిక ద్వాదశిని ప్రబోధోత్సవం అని, ఉత్తానద్వాదశి అని కూడా వ్యవహరిస్తారు. వివిధ గ్రంథాల్లో పేర్కొన్న విధంగా స్థితికారుడైన శ్రీమహావిష్ణువును మేల్కొల్పే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవహరిస్తారు. శ్రీమహావిష్ణువు ఆషాఢశుక్ల ఏకాదశినాడు గాఢ నిద్రలోకి వెళ్లారు. కైశికద్వాదశినాడు ఆయన్ను మేలుకొల్పడం రివాజు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపంగా భావించే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైవున్న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి మహోత్సవాన్ని ప్రతిఏటా టీటీడీ ఘనంగా నిర్వహిస్తుంది.

**పౌరాణిక నేపథ్యం..:** కైశికద్వాదశి పౌరాణిక నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకుంది. శ్రీనంబదువాన్ అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెళుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. తాను ప్రస్తుతం శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని, తప్పక తిరిగివచ్చి క్షుద్బాధను తీరుస్తానని నంబదువాన్ ప్రమాణం చేశాడు. అన్నమాట ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామి వారు మోక్షం ప్రసాదించారట. ఈ విధంగా ఉత్తానద్వాదశికి కైశికద్వాదశి అనే పేరు వచ్చింది.

**రేపు చక్రతీర్థ ముక్కోటి :** తిరుమలలో జరిగే అత్యంత ప్రముఖమైన ఉత్సవాలలో ఒక్కటైన చక్రతీర్థ ముక్కోటి నవంబరు 24న శుక్రవారం జరుగనుంది. పౌరాణిక నేపథ్యంలో తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వెలసివున్న శేషగిరులపై దక్షిణభాగంలో మహా పవిత్రతీర్థమైన చక్రతీర్థం ఉంది. చక్రతీర్థ ముక్కోటి నాడు ఉదయం 9 గంటలకు అర్చకులు, పరిచారకులు మంగళవాయిద్యాలతో ఆలయం నుండి ప్రదక్షిణంగా చక్రతీర్థానికి వెళతారు. చక్రతీర్థంలో వెలసివున్న శ్రీ చక్రత్తాళ్వారువారికి, శ్రీ నరసింహస్వామివారికి, శ్రీ ఆంజనేయస్వామివారికి అభిషేకం, పుష్పాలంకారం, పూజలు చేస్తారు. అనంతరం హారతి నివేదించి తిరిగి శ్రీవారి ఆలయానికి చేరుకుంటారు. స్కంద పురాణం ప్రకారం పద్మనాభ మహర్షి చక్రతీర్థంలో 12 సంవత్సరాలు తపస్సు చేశారు. అందుకు సంతసించి శంఖచక్రగధాభూషితుడైన శ్రీ మహావిష్ణువు ప్రత్యక్షమై కల్పాంతం వరకు తనకు పూజలు చేయాలని చెప్పి అంతర్థానమయ్యారు. స్వామి ఆజ్ఞానుసారం పద్మనాభ మహర్షి చక్రతీర్థంలో తపస్సు చేశారు. అయితే ఒకనాడు ఓ రాక్షసుడు అతనిని భక్షించ డానికి రాగా మహర్షి తిరిగి స్వామివారిని ప్రార్థించారు. అప్పుడు స్వామి తన చక్రాయుధాన్ని పంపి ఆ రాక్షసుని సంహరించారు. ఆ సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉంచి భక్తులకు రక్షణ కల్పించాల్సిందిగా స్వామివారిని మహర్షి కోరారు. భక్తవల్లభుడైన స్వామివారు తన సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉండేలా ఆజ్ఞాపించడంతో ఈ తీర్థం చక్రతీర్థంగా ప్రసిద్ధిగాంచింది. వరాహ పురాణ నేపథ్యంలో తిరుమలలోని శేషగిరులలో వెలసివున్న 66 కోట్ల తీర్థాలలో అత్యంత ముఖ్యమైనవిగా ఉన్న సప్త తీర్థాలలో చక్ర తీర్థం ప్రముఖ తీర్థంగా వెలుగొందుతోంది.

## బీసీని సిఎం చేస్తామనే

# దమ్ము కాంగ్రెస్ లేదు



● కేటీఆర్ సీఎం అవుతారని కేసీఆర్.. కలలు ● బొగ్గు నుంచి హెలికాప్టర్ల వరకు కాంగ్రెస్ కుంభకోణాలు ● మెడికల్ కళాశాలల కోసం రాసిన ఉత్తరాలను బయటపెట్టాలని డిమాండ్ ● కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



హైదరాబాద్: కాంగ్రెస్, భారాసపై కేంద్రమంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించే దమ్ము కాంగ్రెస్కు ఉందా?అని ప్రశ్నించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్.. తన కుమారుడు సీఎం అవుతారని కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు నెలలకోసారి ముఖ్యమంత్రి మారతారని విమర్శించారు. రాష్ట్రాన్ని నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్కు ప్రజలు అవకాశం ఇవ్వరన్నారు. బొగ్గు నుంచి హెలికాప్టర్ల వరకు కాంగ్రెస్ కుంభకోణాలకు పాల్పడిందని ఆరోపించారు. ప్రచారం ఆర్భాటం తప్ప కేసీఆర్ వల్ల తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి జరగలేదంటూ బీఆర్ఎస్ సర్కారుపై విమర్శనాస్త్రాలు సంధించారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్న ఆయన.. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ప్రజలు గెలిపించాలని కోరారు. తెలంగాణలో మాఫియా రాజ్యం నడుస్తోందన్నారు కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కాంగ్రెస్ను గెలిపిస్తే ఎలాంటి లాభం ఉండదని, తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యం అన్నారు .అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలువు ఖాయం అని దీమా వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాలన్నారు. ప్రజలు భాజపాకు అవకాశం ఇస్తారని భావిస్తున్నట్టు తెలిపారు. కేసీఆర్ కుటుంబానికి అబద్ధాలు చెప్పడం వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. మెడికల్ కళాశాలల కోసం వంద ఉత్తరాలు రాసినట్టు చెబుతున్న కేసీఆర్.. ఆ ఉత్తరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రీజినల్ రింగడ్డు ఎందుకు ఆలస్యమవుతోందో కేసీఆర్ సమాధానం చెప్పాలన్నారు.

## పార్వేటి మండపం ఆధునీకరణ అభినందనీయం

### మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామీజీ



తిరుమల, మేజర్‌న్యూస్ : అన్నమయ్య కాలంలో నిర్మాణం చేపట్టిన పురాతన పార్వేటి పారేటి మండపం ఆధునీకరణ (జోర్ణోద్దారణ) చెయ్యడం పై విమర్శలు రావడంతో మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్రతీర్దస్వామిజీ స్వయంగా పరిశీలించి టిటిడి ని అభినందించారు బుధవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు టిటిడి ఈవో ధర్మారెడ్డి, అర్చకులు ఇస్తిక పాల్ తో ఆలయం వద్ద సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లను చేపట్టారు దర్శనం అనంతరం స్వామీజీ తన శిష్య బృాఎందంతో కలిసి పార్వేటి మండప నిర్మాణాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ...మండపాని చూడగానే క్రోత్త ప్రపంచాని చూసిన భావన కలిగింది.జీర్ణోద్దారణ చేసిన మండపం పై విమర్శలు చెయ్యడం సబబు కాదు.మంత్రాలయంలో కూడా 400 సంవత్సరాల క్రితం నిర్మించిన మండపాలను కూడా పున:రుద్దరణ చేసామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. టిటిడిలో జరిగే అభివృాఎద్ధి పనులు పై విమర్శలు చెయ్యడం మంచి పద్దతి కాదుజీర్ణోద్దారణ జరిపిన పాలకమండలిని,ఇఓ దర్మారెడ్డిని అభినందిస్తూన్నాం.

# మాది రైతు పక్షపాత ప్రభుత్వం

● వ్యవసాయ రంగానికి ఇతోధిక కృషి ● హరిత విప్లవానికి కేసీఆర్ ఊతం
● వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలన్న బీజేపీకి ఓట్లెందుకు వేయాలి
● కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి హరీష్ రావు కౌంటర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తమది రైతు పక్షపాత ప్రభుత్వమని రాష్ట్ర ఆర్థిక ,వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ వస్తే వ్యవసాయ రంగం అధోగతి పాలవుతుందని హెచ్చరించారు. అందువల్ల ప్రజలు ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని ,బి.ఆర్.ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీలతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బుధవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభలలో మంత్రి పాల్గొన్నారు. కేసీఆర్ రైతుల పక్షాన ఉన్నందునే వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టలేదని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టలేదని మీడియా సమావేశంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.ఈ వ్యాఖ్యలపై ఆయన సిద్దిపేటలో బుధవారం స్పందించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం చెబుతుందని తాము ప్రకటిస్తే బీజేపీకి చెందిన రాష్ట్ర నేతలు ఖండించిన విషయాన్ని హరీష్ రావు గుర్తు చేశారు. మోటార్లకు మీటర్ల అంశంపై నిర్మలా సీతారామన్ గారు కుండ బద్దలు కొట్టారన్నారు. తెలంగాణ బిజెపి నాయకులు, ఓట్ల కోసం ఏం ముఖం పెట్టుకొని తిరుగుతారని ఆయన ప్రశ్నించారు.ఈటెల రాజేందర్, రఘునందన్, అరవింద్ ఓట్లు ఎలా అడుగుతారని ఆయన అడిగారు.మోటార్లకు మీటర్లు పెట్టనని అసెంబ్లీలో చెప్పిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఆయన గుర్తు చేశారు. నిర్మలా సీతారామన్ బిజెపి తో పాటు కాంగ్రెస్ బండారం బయటపెట్టారని హరీష్ రావు చెప్పారు. .ఈ దేశంలో అనేక రాష్ట్రాలు మోటార్లకు మీటర్లు పెడుతున్నారు, తెలంగాణ లో మీటర్లు అమలు చేయనందున డబ్బులు ఇవ్వలేదని నిర్మలా స్పష్టంగా చెప్పారన్నారు.12 రాష్ట్రాల్లో ఇప్పటికే మీటర్లు పెట్టారు, మరికొన్ని దరఖాస్తు చేశాయి అన్నాయి. రైతుల పక్షాల ఆలోచించే కేసీఆర్ ఉన్నందునే తెలంగాణలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టలేదని హరీష్ రావు చెప్పారు.కాంగ్రెస్ పాలిత రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో మీటర్లు పెట్టేందుకు అంగీకరించినట్టుగా హరీష్ రావు వివరించారు.తెలంగాణలో కాంగ్రెస్ గెలిస్తే ఇక్కడ కూడా మీటర్లు పెడతారని మంత్రి హరీష్ రావు చెప్పారు. కర్ణాటకలో రైతులకు ఐదు గంటల పాటు విద్యుత్ ను సరఫరా చేస్తున్న విషయాన్ని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం శివకుమార్ బయట పెట్టారన్నారు. కాంగ్రెస్, బిజెపిలు రైతుల పాలిత శత్రువులని హరీష్ రావు అన్నారు. స్వామినాథన్ కమిటీని కాంగ్రెస్ పార్టీ తొక్కి పెట్టిందన్నారు. మోడీ ఈ రిపోర్టును అమలు చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేయలేదని విమర్శించారు.స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ అమలు కోసం కాంగ్రెస్ ఏనాడైనా పోరాటం చేసిందా అని హరీష్ రావు ప్రశ్నించారు.

బిజెపి పాలిత యూపీ, అస్సాం, మణిపూర్ లో మీటర్లు పెట్టారన్నారు.ఇండియా కూటమి తమిళనాడు, బెంగాల్, కేరళ లో పెట్టిన విషయాన్ని హరీష్ రావు ప్రస్తావించారు. బిజెపి కాంగ్రెస్ కూటములతో తో సంబంధం లేని పార్టీలు అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్, మేఘాలయాలలో కూడ మీటర్లు పెట్టారని హరీష్ రావు చెప్పారు.ఈ విషయమై తాను సాక్ష్యాధారాలతో మాట్లాడుతున్నా. చర్చకు రావాలని హరీష్ రావు సవాల్ విసిరారు. రైతును నిలబెట్టింది కేసీఆర్, మనం ఇప్పుడు కేసీఆర్ ను నిలబెట్టాలని హరీష్ రావు ప్రజలను కోరారు.




# నిజామాబాద్ జిల్లాలో ఓటరు చూపు ఎటు?




## ఎల్లా రెడ్డిలో నువ్వా ? నేనా?





1962లో ఏర్పడిన ఎల్లారెడ్డి నియోజకవర్గం మొదట కామారెడ్డితో కలిసి ఉమ్మడి నియోజకవర్గంగా ఉండేది. అప్పుడు ఈ స్థానం ఎస్సీకి రిజర్వు చేయబడింది. 1978 ఎన్నికల్లో ఎల్లారెడ్డి అసెంబ్లీస్థానం ఎస్సీ రిజర్వేషన్ నుంచి జనరల్‌కు మారింది, దీంతో బీసీ వర్గాల మద్దతు కోసం పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఎల్లారెడ్డి నియోకవర్గంలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలుపొంది భారాసలో చేరిన ఎమ్మెల్యే జాజాల సురేందర్... మరోసారి బరిలో ఉన్నారు. . హ్యాండిచ్చిన ఎమ్మెల్యేపై ప్రతీకారంతో కాంగ్రెస్ రగిలిపోతోంది.. ఈ రెండు పార్టీల మధ్య బీజేపీ కూడా గట్టిగానే పోరాటం చేస్తున్నట్లు కనిపిస్తోంది. సుభాశ్‌రెడ్డితో నువ్వా-నేనా అన్నట్టు జరిగిన పోరాటంలో.. కాంగ్రెస్ టికెట్ చివరకు మదన్‌మోహన్‌రావుకి దక్కింది. కాంగ్రెస్ అభ్యర్థి మదన్‌మోహన్ రావు ఆరు గ్యారంటీలను ఆధారంగా చేసుకుని ప్రచారం చేస్తున్నారు.కాంగ్రెస్ టికెట్ ఆశించిన వి.సుభాష్‌రెడ్డి. .అసంతృప్తితో పార్టీని వీడి భాజపా అభ్యర్థిగా నిలిచారు. బీసీ సీఎం హామీ తదితరాలను ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య గట్టి పోటీ ఉండే అవకాశం ఉన్నా.. సంక్షేమ కార్యక్రమాలు జాజాల సురేందర్‌కు బలంగా మారతాయని భావిస్తున్నారు. ఈ సెగ్మెంట్లో కాంగ్రెస్ బలంగా ఉన్నా.. నేతల్లో ఆధిపత్య పోరు క్యాడర్‌ను అయోమయానికి గురిచేస్తోంది. అధికార పార్టీకి దీటుగా బీజేపీ, కాంగ్రెస్ నేతలు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలతో పోటీ పడుతున్నారు. ప్రస్తుతం త్రిముఖ పోరు నడుస్తోంది. ఎవరికి వారే తగ్గేదేలే.. అంటూ తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు విస్తృతంగా పర్యటిస్తున్నారు.

## సవాళ్ళు, ప్రతి సవాళ్ళతో వేడెక్కుతున్న కామా రెడ్డి





ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రాజకీయం రసవత్తరంగా మారింది. గతానికి భిన్నంగా కామారెడ్డి నియోజకవర్గం పేరు రాష్ట్ర రాజకీయాల్లో నిత్యం చర్చగా మారుతోంది. ప్రము ఖులు కామారెడ్డి నుంచి బరిలో నిలవడంతో ఈ అసెంబ్లీ సెగ్మెంట్ ప్రాముఖ్యతను సంతరించుకుంది.ఇక్కడ అయిదుసార్లు (1994, 2009, 2012 ఉప ఎన్నిక, 2014, 2018) ఎమ్మెల్యేగా గంప గోవర్ధన్ విజయం సాధించారు. అనూహ్యంగా కేసీఆర్ పోటీ చేస్తుండటంతో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సీఎం కేసీఆర్, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బరిలోకి దిగుతున్న కామారెడ్డి నియోజకవర్గంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. బీజేపీ నుంచి మాజీ జడ్పీ ఛైర్మన్ వెంకటరమణారెడ్డి పోటీ చేస్తున్నారు. నేరుగా సీఎం బరిలో ఉండటంతో.. గజ్వేల్‌ను మించి అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావిస్తున్నారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తానని షబ్బీర్ అలీ చెప్పినా.. చివరకు రేవంత్‌రెడ్డికి వదిలేయాల్సి వచ్చింది. క్యాడర్ బలంగా ఉండటంతో గెలుపుపై చెయ్యి పార్టీ నమ్మకంతో ఉంది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా నిలవడంతో ప్రతి మండలంలో ఒక సీనియర్ నేత ప్రచారాన్ని పర్యవేక్షిస్తున్నారు. కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌పై వివాదం, భూములు కోల్పోనున్న రైతుల సమస్యలను వారు ప్రస్తావిస్తున్నారు. భూములను లాక్కోవడానికే కేసీఆర్ ఇక్కడ పోటీకి దిగుతున్నారని ఆరోపిస్తున్నారు. యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వం విఫలమైందనీ ప్రచారం చేస్తున్నారు. తటస్థులను ఆకర్షించేందుకు కృషి చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి వెంకటరమణారెడ్డి సైతం విజయంపై ధీమాగా ఉన్నారు. మాస్టర్ ప్లాన్‌పై పోరాడటం, భూదందాల మీద ఆందోళనలు చేయడం కలిసొస్తుందని భావిస్తున్నారు. అభివృద్ధే ఆయుధమన్న పంథాతో ఇప్పటికే ప్రచారంలో దూసుకు పోతున్న భారాస కేడర్ తమదే పైచేయి అని ఎలుగెత్తి చాటు కుంటోంది. ధార్మిక, సామాజిక కార్యక్రమాలతో స్థానికంగా గుర్తింపు పొందారు. తానెప్పటికీ ఇక్కడే, ప్రజల మధ్యలో ఉంటానని, 'లోకల్'నని ప్రచారంలో చెబుతున్నారు. "రమణన్నను ఎవరు అడిగినా సాయం చేస్తారు. ఎప్పటి నుంచో సేవ చేస్తున్నారు. రాజకీయంగా అది ఎంతవరకు ఉపయోగపడుతుందో తెలియదు" అని కామారెడ్డి పట్టణానికి చెందిన పలువురు తెలిపారు. అదే సమయంలో తెలంగాణ ఇచ్చిన పార్టీ అ న్న నినాదంతో కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్ళే ప్రయత్నం చేస్తో ం ది. ఈ క్రమంలో రాజకీయ నిపుణులు, విశ్లేషకుల దృష్టి అం తా కామారెడ్డి సెగ్మెంట్ పైనే కనిపిస్తోంది.

## బాన్సువాడ బాస్ ఎవరు?





బాన్సువాడ నియోజకవర్గంలో సీనియర్ నేత, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ తరపున బరిలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవిందర్ రెడ్డి, బీజేపీ నుంచి మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ పోటీ చేస్తున్నారు. వరుస గెలుపులతో పోచారం శ్రీనివాస్‌రెడ్డి నియోజకవర్గంపై గట్టి పట్టు సాధించారు. తనను మరోసారి ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలను కడుపులో పెట్టుకొని కాపాడుకుం టానని బాన్సువాడ బీఆర్ఎస్ అభ్యర్థి, పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. మంచి పనులు, పేదలకు సేవలందించే నాయకుడిని ఆలోచించి ఎన్నుకోవాలని సూచించారు. పట్ట ణ సరిహద్దు నుంచి విశాలమైన రోడ్లు, డివైడర్లపై ఏపుగా పెరిగిన హరిత హారం మొక్కలు, సెంట్రల్ లైటింగ్‌తో సుందరంగా మారింది. జాతీయ జెండా రంగుల మెరుపుల లైట్లు పట్టణ ప్రగతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. అన్ని గ్రామాలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించడం సానుకూలాంశంగా ఉంది. ఎల్లారెడ్డిలో చెల్లని రూపాయి ఇక్కడ చెల్లుతుందా అని కాంగ్రెస్ అభ్యర్థి రవీందర్‌రెడ్డి పై విమర్శలున్నాయి. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తదుపరి ఆయన బిజేపిలో చేరారు. అయితే తాజాగా కాంగ్రెస్లో చేరి టిక్కెకట్ అందుకుని పోటీకి దిగిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి అనుచరులను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానని కాంగ్రెస్ పథకాలు, మేనిఫేస్టో తనని గెలిపిస్తామన్నధీమాలో ఉన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో బీజేపీకి మొదటి నుంచి యెండల లక్ష్మీనారాయణ పెద్ద దిక్కుగా ఉన్నారు. పార్టీని ఆయన ఒక్కరే భుజాలపై వేసుకొని నడిపించారు. అయితే అర్వింద్ నిజామాబాద్ ఎంపీగా గెలిచిన తర్వాత పార్టీలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి చాలా మంది బీజేపీలో చేరి అర్వింద్ వర్గంగా కొనసాగుతున్నారు. దీంతో మొదటి నుంచి ఉన్న యెండల హవా కాస్త తగ్గిపోయింది. అంతే కాకుండా జిల్లాలో అర్వింద్, యెండల వర్గాలుగా బీజేపీ విడిపోయింది. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా యెండల ఉన్నా.. జిల్లాలో మాత్రం అర్వింద్ చెప్పిందే నడుస్తోందన్నది ఆ పార్టీ కార్యకర్త మాట. ఈ నేపథ్యంలో ఎండలకు అరవింద్ ఎంతవరకు సహకరిస్తారో చూడాలి. ఇతర నియోజకవర్గాల నుంచి వలస వచ్చిన ఏనుగు రవీందర్‌రెడ్డి, యెండల లక్ష్మీ నారాయణ... పోచారానికి ఏ మేరకు పోటీ ఇస్తారో చూడాల్సి ఉంది.

## బాల్కొండ బంధుగణం పోరు





బాల్కొండ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా ఆయన మేనత్త ఏలేటి అన్నపూర్ణమ్మ పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో బీఎస్పీ తరపున పోటీ చేసిన ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ రెడ్డి.. ప్రస్తుతం కాంగ్రెస్ నుంచి బరిలోకి దిగారు .బాల్కొండ నియోజకవర్గంలో అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రచారం జోరందుకున్నది. మూడోసారి విజయానికి రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. కొత్తగా నిర్మించిన రోడ్లు, డ్రైనేజీ, మౌలిక సౌకర్యాలు, చెక్‌డ్యాంలు, వంతెనలు, శ్రీరాంసాగర్ పునరుజ్జీవం పనులు, భారాస సంక్షేమ కార్యక్రమాలపై బూత్‌స్థాయిలో జోరుగా ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గంలోని కార్యకర్తలంతా ఆయన గెలుపు కోసం పనిచేస్తున్నారు. రైతుల కోసం 20కిపైగా చెక్ డ్యామ్ నిర్మించడం, ఎస్సారెస్పీ పునరుజ్జీవం పథకం పూర్తి చెయ్యడం.. మంత్రి వేముల రాజకీయ జీవితంలో మైలురాళ్లుగా నిలిచిపోయాయి. కేంద్రం జాతీయ పసుపు బోర్డు ప్రకటన చేయడం.. బీజేపీకు కలిసి వచ్చే అంశంగా ఉంది. అన్నపూర్ణమ్మ మంత్రికి సమీప బంధువు కావడంతో.. బంధుగణం ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది కీలకంగా మారింది. పసుపు బోర్డు హామీని ప్రస్తావిస్తున్నారు. పార్టీకి యువత మద్దతు పెరిగిందని చెబుతున్నారు. కాంగ్రెస్ సైతం బలంగా ఉండటంతో.. బాల్కొండలో త్రిముఖ పోరు నెలకొంది.




## ఆసక్తికరంగా మారిన ఆర్మూరు



ఆర్మూర్ నియోజకవర్గంలో త్రిముఖ పోరు నెలకొంది. గులాబీ పార్టీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా వినయ్‌రెడ్డి, బీజేపీ నుంచి ఎన్ఆర్ఐ రాకేశ్‌రెడ్డి పోటీ చేస్తున్నారు.హ్యాట్రిక్ విజయం సాధించాలని భారాస ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. వంద పడకల ఆస్పత్రి, గోదావరిపై వంతెన, సిద్ధుల గుట్ట అభివృద్ధి తనకు కలిసి వస్తుందని నమ్మకంగా ఉన్నారు. రైతులు, బీసీ వర్గాల మద్దతు తనకే ఉందని విశ్వసిస్తున్నారు అయుతే ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి ఇప్పటికే నిరసన సెగలు మొదలయ్యాయి. ఎక్కడకు వెళ్లినా అడుగడుగునా అడ్డుకుంటున్నారు. గత ఎన్నికల్లో భాజపా నుంచి పోటీ చేసిన పి.వినయ్‌కుమార్‌రెడ్డి... ఈసారి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. నాలుగున్నరేళ్లుగా భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న ఆయన ఆ పార్టీ ఓట్లను ఎంతమేర చీలుస్తారనేది ఆసక్తిగా మారింది. భాజపా నుంచి పి.రాకేశ్‌రెడ్డి బరిలో ఉన్నారు. నిజామాబాద్ ఎంపీ డి.అర్వింద్ ఇక్కడ పార్టీని బలోపేతం చేయడం కలిసి వస్తుందని అంటున్నారు. కాంగ్రెస్, కమలం పార్టీ అభ్యర్థులు ఎంత మేరకు ప్రజల విశ్వాసాన్ని చూరగొంటారనేది కీలకంగా మారింది.

## జుక్కల్‌లో పోటీ జబర్దస్త్





జుక్కల్ కర్ణాటక, మహారాష్ట్రలతో సరిహద్దు ఉన్న జుక్కల్ నియోజకవర్గం.. మూడు భాషలు మాట్లాడే ప్రజలతోపాటు మత పీఠాలు, ధార్మిక కేంద్రాలకు నిలయంగా ఉంది ఈ నియోజకవర్గంలో బీఆర్ఎస్ తరపున ప్రస్తుత ఎమ్మెల్యే హన్మంత్ షిండే, భారతీయ జనతా పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే అరుణతార బరిలో ఉండగా.. కాంగ్రెస్ నుంచి ఎన్నారై లక్ష్మీకాంతరావును బరిలోకి దింపారు.. ఇక్కడ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన హన్మంతు షిండ్టే... నాలుగోసారి భారాస అభ్యర్థిగా బరిలో నిలిచారు. ప్రచారంలో సాగునీటి పథకాల నిర్మాణాలు, చెరువుల పునరుద్ధరణ, సంక్షేమ పథకాలను ప్రస్తావిస్తున్నారు. కానీ మూడు సార్లు గెలిపించినా అంచనాలకు తగ్గట్టుగా పనులు చేయలేదనే అసంతృప్తి.. షిండేకు ప్రతికూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ నుంచి బరిలోకి దిగిన ఎన్నారై లక్ష్మీకాంతరావు గురించి ఇంకా నియోజకవర్గ ప్రజలకు తెలియదు. ఆశావహుడైన మాజీ ఎమ్మెల్యే గంగారాంను కాదని... లక్ష్మీకాంతరావుకు కాంగ్రెస్ టికెట్ ఇవ్వటంతో గంగారాం వర్గ సహకారం ఎంతవరకన్నది ప్రశ్నే. అయితే. ప్రభుత్వ వ్యతిరేక ఓటు, కాంగ్రెస్ మేనిఫేస్టో తనను గెలిపిస్తుందనే నమ్మకంతో ఆయన ప్రచారం చేస్తున్నారు. తెదేపా మాజీ ఎమ్మెల్యే అరుణతార భాజపా నుంచి బరిలో దిగి. నియోజకవర్గంపై పట్టున్న అరుణతార విస్తృతంగా పర్యటిస్తున్నారు.



## టీమిండియా క్రికెటర్లకు నిజాయతీగా చెబుతున్నా

న్యూఢిల్లీ : వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా నిర్దేశించిన 240 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా కేవలం 43 ఓవర్లలోనే ఛేదించింది. భారత బ్యాట్స్‌మెన్లు ఇబ్బంది పడిన పిచ్‌పై ఆసీస్ బ్యాట్స్‌మన్ ట్రావిస్ హెడ్ ఏకంగా 137 పరుగులు కొట్టి తన జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించాడు. మరొక బ్యాట్స్‌మన్ మార్నస్ లబూషేన్ (58 నాటౌట్) ఏమాత్రం రిస్క్ తీసుకోకుండా జాగ్రత్తగా ఆడుతూ చివరి వరకు క్రీజులో నిలిచాడు. అయితే, క్రీజులో పాతుకుపోయిన అతనిని రెచ్చగొట్టేందుకు విరాట్ కోహ్లీ ప్రయత్నించినా ఏమాత్రం ప్రభావం చూపలేదు. విరాట్ కోహ్లీతో పాటు పలువురు ఆటగాళ్లు ఈ ప్రయత్నం చేసినా వర్కౌట్ కాలేదు. అయితే, ఫైనల్ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు రెచ్చగొట్టడంపై లబూషేన్ స్పందించాడు. మ్యాచ్ సమయంలో భారత జట్టు తనతో ఏదో మాట్లాడేందుకు ప్రయత్నించిందని, అయితే, నిజాయతీగా చెప్పాలంటే వారు ఏమి చెప్పారో తనకు నిజంగా వినపడలేదని అతను తెలిపాడు. స్టేడియంలో ఇండియా ఫ్యాన్స్ అరుపులు ఆ విధంగా ఉన్నాయని అతను పేర్కొన్నాడు. ఈ మేరకు 'మై వరల్డ్ కప్ ఫైనల్ ర్యాప్' పేరిట ఒక లేఖను భారత మీడియాకు విడు దల చేశాడు. భారత అభిమానుల అరుపులు, కేకలతో స్టేడి యం మోతెక్కిపోయిందని, భారత్ పట్టు సాధిస్తుం దనుకున్న సమయంలో ఫ్యాన్స్ నుంచి లభించిన మద్దతు అపారమైనదని లబూషేన్ గుర్తు చేశాడు. బస్సులో హోట ల్ నుంచి గ్రౌండ్‌కు వస్తున్న సమయంలో సుమారు ఐదు కిలో మీటర్ల మేర వీధుల్లో అభిమానులు కనిపిం చడం ఆశ్చర్యం కలిగించిందని అతను తెలిపాడు. మైదా నం నీలి సముద్రంగా మారిపోయిందని, జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో 'మేము వర్సెస్ ప్రపంచం' అనే భావన కలిగిందని అతను పేర్కొన్నాడు. ఇక విరాట్ కోహ్లీ ఔట్ అయినప్పుడు నరేంద్ర మోడీ స్టేడియంలో వాతావర ణంపై లబూషేన్ స్పందిస్తూ, 1,30,000 మంది అభిమా నులు ఒక్కసారిగా నిశ్శబ్దంగా ఉండిపోయారని పేర్కొన్నాడు. మ్యాచ్‌లో ఇది కీలకమైన సందర్భమని అతను అభివర్ణించాడు.



## రోహిత్‌తో భేటీ కానున్న
# బీసీసీఐ పెద్దలు

● హిట్ మ్యాన్ భుజాలపై ఆ బాధ్యతలు ● వైట్ బాల్ క్రికెట్‌లో కొనసాగే విషయంలో రోహిత్ వైఖరి తెలుసుకునే ఛాన్స్ ● హిట్ మ్యాన్‌కు వారసుణ్ని వెతికే పని మొదలుపెట్టనున్న బోర్డు

ముంబయి : వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్ ముగిసిన నేపథ్యంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో బీసీసీఐ సమావేశం కానున్నది. పరిమిత ఓవర్ల క్రికెట్లో కొనసాగే విషయంలో రోహిత్ శర్మ ఆలోచనలు ఎలా ఉన్నాయో తెలుసుకోవడంతో పాటు భావి కెప్టెన్‌ను తీర్చిదిద్దడం గురించి ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ సైతం ఈ భేటీలో పాల్గొననున్నాడు. టీ20 మ్యాచ్‌లకు తనను పరిగణనలోకి తీసుకోకపోయినా ఫర్వాలేదని రోహిత్ శర్మ ఇప్పటికే బీసీసీఐతో చెప్పినట్లు సమాచారం. టీ20 మ్యాచ్‌లలో యువ క్రికెటర్లను ఆడించేందుకే సెలక్టర్లు ఆసక్తి చూపుతున్నారు.

దీనితో రోహిత్ టీ20 కెరీర్ దాదాపు ముగిసినట్లే. ఇక వన్డే మ్యాచ్‌ల విషయంలో రోహిత్ ఆలోచనలు ఏమిటి ? అతను ఎటువంటి నిర్ణయం తీసుకుంటాడనేది ఆసక్తి కలిగిస్తోంది. ఎందుకంటే 2027 వరల్డ్ కప్ టోర్నమెంట్ నాటికి రోహిత్ శర్మకు 40 ఏళ్లు వస్తాయి. అప్పటి వరకు అతను క్రికెట్ ఆడటం సాధ్యం కాకపోవచ్చు.

కానీ, 2025 ఆరంభంలో చాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ జరగనున్నది. ఏడాది తరువాత జరగనున్న ఆ టోర్నీకి పాకిస్తాన్ ఆతిథ్యం ఇవ్వవలసి ఉంది. అయితే, ఈ ఏడాది కాలంలో భారత్ ఆరు వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడనున్నది. అంటే రోహిత్ చాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ వరకు వన్డే మ్యాచ్‌లలో కొనసాగే అవకాశం ఉంది. వచ్చే ఐపీఎల్, టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లు ముగిసిన తరువాతే వన్డే మ్యాచ్‌ల విషయంలో బీసీసీఐ ఒక ప్రణాళిక రూపొందించే అవకాశం ఉంది. దీర్ఘ కాలం జట్టుకు నాయకత్వం వహించగలిగే భావి కెప్టెన్‌ను తీర్చిదిద్దడం అనేది బోర్డుకు ప్రధాన సవాలు కానున్నది. టీ20 మ్యాచ్‌లలో రోహిత్ శర్మకు వారసుడిగా హార్దిక్ పాండ్యను బీసీసీఐ పరిగణిస్తోందనే సంకేతాలు ఇప్పటికే వెలువడ్డాయి. టీ20 మ్యాచ్‌లతో పాటు వన్డే మ్యాచ్‌లకు కూడా అతనిని కెప్టెన్ చేయాలనే ఆలోచనా ఉంది. అయితే, హార్దిక్ తరచుగా గాయాల బారిన పడుతుండడంతో వన్డే మ్యాచ్‌లకు కెప్టెన్‌గా మరొకరిని తీర్చిదిద్దాలనే యోచనలో బీసీసీఐ ఉన్నట్లు ప్రస్తుత పరిణామాలను చూస్తే అర్థం అవుతోంది.

రోహిత్ శర్మ కెరీర్ విషయానికి వస్తే 2025లో జరిగే చాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్, వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) వరకు వన్డే మ్యాచ్‌లు, టెస్ట్ మ్యాచ్‌లలో అతడే కెప్టెన్‌గా కొనసాగే అవకాశం ఉంది.

అప్పటి వరకూ భారత్ ఆడే వన్డే మ్యాచ్‌లు తక్కువగా ఉండనున్నాయి. దీనితో రోహిత్ ఫోకస్ ప్రధానంగా టెస్టులపై ఉండనుంది. అదే సమయంలో ఫ్యూచర్ కెప్టెన్‌ను తీర్చిదిద్దే బాధ్యత కూడా అతనిపై ఉండనుంది. వన్డే వరల్డ్ కప్ గెలవడం కోసం చివరి వరకు పోరాడి సక్సెస్ కాలేకపోయిన రోహిత్ శర్మ చాంపియన్స్ ట్రోఫీ, డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచి కెరీర్‌కు వీడ్కోలు పలికితే ఫ్యాన్స్‌కు ఊరట లభిస్తుందనడంలో సందేహం లేదు.

## టీమిండియాతో ప్రధాని మోడీ పెప్ టాక్

● విరుచుకుపడుతున్న ప్రతిపక్షాలు ● ప్రపంచ కప్ ఫైనల్‌లో ఓటమి తరువాత ఆటగాళ్ల డ్రెస్సింగ్ రూమ్‌లోకి మోడీ ● ఆటగాళ్లలో ధైర్యం నూరిపోసి స్ఫూర్తి నింపే ప్రయత్నం ● డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లడం ఏమిటని విపక్షాల ప్రశ్న ● మీరైతే మీ బెడ్‌రూమ్‌లోకి రానిస్తారా అని మండిపాటు



న్యూఢిల్లీ : అహ్మదాబాద్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచ కప్ టోర్నమెంట్ ఫైనల్‌లో భారత జట్టు ఓటమి పాలై రన్నరప్ స్థానంతో సరిపెట్టుకోవలసి వచ్చింది. లీగ్ దశ నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్‌కు చేరుకున్న జట్టు ఒకే ఒక్క ఓటమితో ట్రోఫీని చేజార్చుకుంది. ఓటమి అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లి ఆటగాళ్లలో ధైర్యం నూరిపోసి, స్ఫూర్తి నింపే ప్రయత్నం (పెప్ టాక్) చేశారు. ఇప్పుడు ఆ పెప్ టాక్‌పై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో మండి పడుతున్నాయి. శివసేన (యూబీటీ) నేత ప్రియాంక చతుర్వేది మోడీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఓటమిని జీర్ణించుకోలేని ఆటగాళ్లు అసౌకర్యంగా కనిపిస్తుంటే ప్రధాని మోడీ తగుదునమ్మా అంటూ కెమెరాతో వారి డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లి పెప్ టాక్ చేశారని ఎక్స్ ద్వారా విమర్శలు గుప్పించారు. అంతే కాదు. కావాలంటే మీకు ఇష్టం ఉన్నంత వరకు ఈ ట్వీట్‌ను ట్రోల్ చేసుకోవచ్చని ట్రోలర్స్‌ను ఉద్దేశించి సూచించారు. టీఎంసీ నాయకుడు, 1983 ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడైన కీర్తి ఆజాద్ కూడా మోడీ పెప్ టాక్‌ను తప్పు పట్టారు. డ్రెస్సింగ్ రూమ్ అనేది ఏ జట్టుకైనా చాలా పవిత్ర స్థలమని, ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్ తప్ప ఐసీసీ మరెవరినీ దానిలోకి అనుమతించదని కీర్తి ఆజాద్ పేర్కొన్నారు. ఆటగాళ్లను ఓదార్చాలనుకుంటే మోడీ డ్రెస్సింగ్ రూమ్ బయట ప్రైవేట్ విజిటర్స్ ఏరియాలోనే ఆ పని చేసి ఉండవచ్చని ఆయన అన్నారు. ఈ విషయాన్ని తాను రాజకీయ నాయకుడిలా కాకుండా ఒక ఆటగాడిగా చెబుతున్నట్లు కీర్తి ఆజాద్ పేర్కొన్నారు. తాను టాయిలెట్‌లో ఉండగానో, బెడ్‌రూమ్‌లో ఉన్నప్పుడో, డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్నప్పుడో తన మద్దతుదారులను మోడీ అనుమతిస్తారా అని కీర్తి ఆజాద్ ప్రశ్నించారు.



# ఐపీఎల్‌లో లక్నోకు బై బై

● సొంత గూటికి గౌతమ్ గంభీర్ ● లక్నోను వదిలేసిన గౌతమ్ గంభీర్ ● ఎల్ఎస్‌జీ మెంటార్ పదవికి రాజీనామా ● కోల్‌కతాతో చేరిన గంభీర్

కోల్‌కతా : టీమిండియా మాజీ క్రికెటర్ గౌతఛఏ గంభీర్ తిరిగి సొంత గూటికి చేరాడు. ఐపీఎల్చ్‌డ లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) జట్టుకు మెంటార్‌గా వ్యవహరిస్తున్న గంభీర్ తన పదవికి రాజీనామా చేశాడు. అనంతరం కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) యాజమాన్యం గంభీర్‌ను తమ మెంటార్‌గా నియమించుకుంటున్నట్లు ప్రకటించింది. ఐపీఎల్‌లోకి లక్నో సూపర్ జెయింట్స్ ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచి గౌతం గంభీర్ ఆ జట్టుకు మెంటార్‌గా పని చేస్తున్నాడు. ఎల్ఎస్‌జీ మెంటార్‌గా రెండు సంవత్సరాలు పని చేసిన గంభీర్ 2022 ఎడిషన్‌లో ఆ జట్టు ఫైనల్ చేరడంలో సాయపడ్డాడు. 2023 ఎడిషన్‌లో లక్నో మూడవ స్థానంలో నిలిచింది. లక్నో టీమ్ మెంటార్ పదవికి రాజీనామా చేసిన తరువాత సోషల్ మీడియా వేదికగా గంభీర్ ఆ విషయం వెల్లడించాడు. లక్నో సూపర్ జెయింట్స్‌తో తన అద్భుత ప్రయాణం ముగిసిందన్న గౌతీ ఆ జర్నీలో సహకరించిన ప్లేయర్లు, సిబ్బంది, కోచ్‌లు, అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ట్వీట్ చేశాడు. ఇన్ని రోజులు మద్దతుగా నిలిచినందుకు లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశాడు. అభిమానులు అందరినీ లక్నో గర్వపడేలా చేస్తుందంటూ ఎమోషనల్ ట్వీట్ చేశాడు. ఇక మరొక పోస్టు ద్వారా కేకేఆర్ జట్టుతో చేరుతున్న విషయాన్ని గౌతం గంభీర్ ప్రకటించాడు. ఎక్కడైతే మొదలు పెట్టానో మళ్లీ అక్కడికే చేరానని పోస్ట్ చేశాడు. 'ఐ యామ్ బ్యాక్, ఐ యామ్ హంగ్రీ, ఐ యామ్ నంబర్ 23' అంటూ కేకేఆర్ జెర్సీతో ఉన్న ఫోటోను గంభీర్ ట్వీట్‌కు జత చేశాడు. మరొక వైపు గౌతీ రాకను కేకేఆర్ ఓనర్ షారుక్ ఖాన్ సైతం స్వాగతించారు. గౌతమ్ గంభీర్ ఎప్పటికీ తమ ఫ్యామిలీలో ఒకడు అన్న షారుక్ తమ కెప్టెన్ మరొక అవతారంలో తమతో చేరుతున్నాడని ట్వీట్ చేశాడు. హెడ్ కోచ్ చంద్రకాంత్‌తో కలసి గౌతీ అద్భుతాలు సృష్టిస్తాడని బాద్ షా ఆశాభావం వ్యక్తం చేశాడు. 2011 నుంచి 2017 వరకు గౌతమ్ గంభీర్ కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. గంభీర్ నేతృత్వంలోనే కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు రెండు సార్లు ఐపీఎల్ చాంపియన్‌గా నిలిచింది. ఐదు సార్లు ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అయింది. 2014లో చాంపియన్స్ లీగ్ టీ20 ఫైనల్ కూడా చేరింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ హెడ్ కోచ్‌గా చంద్రకాంత్ పండిట్ వ్యవహరిస్తున్నారు, అభిషేక్ నాయర్ అసిస్టెంట్ కోచ్‌గా, భరత్ అరుణ్ బౌలింగ్ కోచ్‌గా ఉన్నారు. ర్యాన్ టెన్ డస్కాటే ఫీల్డింగ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. మరొక వైపు 2021లో ఫైనల్ చేరిన కోల్‌కతా నైట్‌రైడర్స్ చెన్నై చేతిలో ఓటమి పాలైంది. గత రెండు సీజన్‌లలోనూ ఏడవ స్థానానికి పరిమితమైంది. ఈ నేపథ్యంలోనే వచ్చే సీజన్‌లో కప్ కొట్టాలని కేకేఆర్ పట్టుదలగా ఉంది.

## హసన్ రాజా మాజీ క్రికెటర్ అంటే
# నమ్మలేకపోతున్నా : షమీ



న్యూఢిల్లీ : పాకిస్తాన్ మాజీ క్రికెటర్ హసన్ రాజాకు భారత పేసర్ మహ్మద్ షమీ కౌంటర్ ఇచ్చాడు. మ్యాచ్‌లో జట్లకు బంతులను ఎలా కేటాయిస్తారనేది కూడా హసన్‌కు తెలియదని షమీ ఎద్దేవా చేశాడు. ఈ చిన్న విషయం కూడా తెలియని వ్యక్తి పాక్ తరఫున అంతర్జాతీయ క్రికెట్ ఆడారంటే నమ్మలేకపోతున్నానని షమీ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఇలాగే మాట్లాడితే హసన్‌ను చూసి జనాలు నవ్వుకుంటారని అతను అన్నాడు. వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్ మ్యాచ్‌లలో భారత జట్టుకు ఐసీసీ వేరే సెట్ బంతులను అందజేసిందని హసన్ రాజా ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. దీనిపై పాక్ జట్టు మాజీ కెప్టెన్ వసీమ్ అక్రమ్ కూడా స్పందించాడు. హసన్ వ్యాఖ్యలను ఖండించిన అక్రమ్ మ్యాచ్‌లలో జట్లకు బంతులను కేటాయించే విధానం, బౌలర్లు వాటిని ఎంచుకునే తీరుపై వివరణ ఇచ్చాడు. తాజాగా మహ్మద్ షమీ కూడా హసన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చాడు. ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భాగంగా తాను ఆడిన మొదటి మ్యాచ్‌లో ఐదు వికెట్లు, రెండవ మ్యాచ్‌లో నాలుగు, ఆ తరువాతి మ్యాచ్‌లో ఐదు వికెట్లు తీసినట్లు షమీ వివరించాడు. దీనిని పాకిస్తాన్‌కు చెందిన కొంత మంది ఆటగాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారని అతను విమర్శించాడు. బంతి రంగుపై, ఐసీసీ తీరుపై హసన్ చేసిన ఆరోపణలు అర్థరహితమని అతను కొట్టి పారేశాడు. హసన్ రాజా తన ఆలోచనలను సరిదిద్దుకోవలసిన అవసరం ఉందని షమీ సూచించాడు.

## యువ క్రికెటర్ వెంకటేశ్ అయ్యర్‌కు ఎంగేజ్‌మెంట్



బెంగళూరు : భారత యువ సంచలనం, ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్)కు ఆడుతున్న ఆల్‌రౌండర్ వెంకటేశ్ అయ్యర్ వ్యక్తిగత జీవితంలో కీలక అడుగు వేయబోతున్నాడు. అతను త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నాడు. కాబోయే భార్య శ్రుతి రఘునాథ్‌తో మంగళవారం అతని వివాహ నిశ్చితార్థం జరిగింది. కుటుంబ సభ్యులతో పాటు అతికొద్ది మంది సన్నిహితులు మాత్రమే ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ విషయాన్ని వెంకటేశ్ సోషల్ మీడియా వేదికగా స్వయంగా ప్రకటించాడు. అతను ఇన్‌స్టాగ్రామ్‌లో మూడు ఫోటోలు షేర్ చేశాడు. ఇక ఫోటోల్లో కాబోయే దంపతులు చూడముచ్చటగా కనిపించారు. కాబోయే భార్య శ్రుతి రఘునాథ్ ఫ్యాషన్ డిజైనింగ్‌లో మాస్టర్స్ చేసింది. బెంగళూరులోని ఒక ఫ్యాషన్ డిజైనింగ్ కంపెనీలో పని చేస్తోందని రిపోర్టులు పేర్కొంటున్నాయి. ఎంగేజ్‌మెంట్ సందర్భంగా వెంకటేశ్ అయ్యర్‌కు పలువురు క్రికెటర్లు శుభాకాంక్షలు తెలిపారు. సూర్యకుమార్ యాదవ్, రుతురాజ్ గైక్వాడ్, అర్షదీప్ సింగ్‌తో పాటు పలువురు క్రికెటర్లు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. కాగా, వెంకటేశ్ అయ్యర్ ఐపీఎల్ ద్వారా వెలుగులోకి వచ్చి అనతి కాలంలోనే మంచి పాప్యులారిటీ సంపాదించాడు. ఆల్‌రౌండర్‌గా రాణిస్తుండడంతో చక్కటి గుర్తింపు దక్కింది. తక్కువ కాలంలోనే టీమిండియాలో చోటు కూడా సంపాదించాడు. 2021 ఐపీఎల్ సీజన్‌లో అద్భుతంగా ఆడి సెలక్టర్ల దృష్టిలో పడ్డాడు. పది మ్యాచ్‌లలో 41.11 సగటుతో 370 పరుగులు చేయడంతో అతని ప్రతిభ బయటపడింది. 2023 ఐపీఎల్ మినీ వేలంలో వెంకటేశ్ అయ్యర్ రూ. 8 కోట్లకు కోల్‌కతా నైట్‌రైడర్స్ కొనుగోలు చేసింది. అతను ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలతో 14 మ్యాచ్‌లలో 404 పరుగులు చేశాడు. 2024 ఐపీఎల్ వేలంలో కోల్‌కతా జట్టు అయ్యర్‌ను రిటైన్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి. వెంకటేశ్ భారత్ తరఫున ఇప్పటి వరకు 9 టీ20 మ్యాచ్‌లు, 2 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. చివరగా గత ఏడాది ఫిబ్రవరిలో టీమిండియాకు ప్రాతినిధ్యం వహించాడు.

## ఆసక్తికరంగా నిజామాబాద్ అర్బన్





నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో కేసీఆర్ పార్టీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే బిగాల గణేశ్గుప్తా, కాంగ్రెస్ అభ్యర్థిగా షబ్బీర్ అలీ, బీజేపీ నుంచి ధన్పాల్ సూర్యనారాయణ బరిలోకి దిగుతున్నారు. భారాస అభ్యర్థి బిగాల గణేశ్గుప్తా హ్యాట్రిక్ విజయానికి కృాఎషి చేస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ నిర్మాణం, సమీకృాఎత మార్కెట్లు, నగర సుందరీకరణ, కళాభారతి నిర్మాణంతోపాటు నగరంలో చేపట్టిన పలు అభివృాఎద్ధి కార్యక్రమాలు, అధునాతన శ్మశాన వాటికలపై ప్రచారం చేస్తున్నారు. స్థానిక మరాఠీ కుటుంబాలు, మైనారిటీల ఓట్లు తనకే పడతాయనే ధీమాతో ఉన్నారు ఐటీ హబ్ సాధన, ఉద్యోగాల కల్పన, నగరంలో అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ పూర్తి చెయ్యడం వంటివి బిగాల గణేశ్కు సానుకూలాంశాలుగా ఉన్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ.. మైనార్టీ ఓటర్ల మీద ఆశలు పెట్టుకున్నారు. . ప్రస్తుతం షబ్బీర్ రాకతో మైనారిటీల మద్దతు మరింత పెరుగుతుందని, ప్రభుత్వ వ్యతిరేక ఓటూ కలిసి వస్తుందని హస్తం శ్రేణులు చెబుతున్నాయి. అధికార పార్టీ అభ్యర్థి మాదిరిగానే వైశ్య సామాజిక వర్గానికి చెందిన సూర్యనారాయణను బీజేపీ బరిలోకి దించడం.. పోటీని ఆసక్తికరంగా మార్చింది. గతంతో పోలిస్తే ఇక్కడ తమ పార్టీ బలోపేతమైందని భాజపా అభ్యర్థి ధన్పాల్ సూర్యనారాయణగుప్తా అంటున్నారు. పార్టీలో యువత భాగస్వామ్యం అధికంగా కనిపిస్తోంది.

## బోధన్‌లో భిన్నమైన తీర్పు?





బోధన్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ తరవున ఎమ్మెల్యే షకీల్, కాంగ్రెస్ నుంచి మాజీ మంత్రి సుదర్శన్రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా రైస్ మిల్లర్ల నాయకుడు వడ్డి మోహన్రెడ్డి బరిలో ఉన్నారు. బోధన్లో మూడోసారి జెండా ఎగరేసేందుకు భారాస ఎమ్మెల్యే షకీల్ కృాఎషి చేస్తున్నారు. మైనారిటీల కంచుకోట కావడం కలిసి వస్తుందని, నిజాంసాగర్ ఆధునికీకరణతో లబ్ధి పొందిన రైతుల ఓట్లు తమకే పడతాయని నమ్మకంగా ఉన్నారు. నియోజకవర్గ ఎన్నికల ఇన్ఛార్జిగా కల్వ కుంట్ల కవిత ఉండటం కలిసివస్తుం దంటున్నారు. అయితే నియోజక వర్గంలో ప్రభావం చూపేలా అభివృాఎద్ధి పనులు చెయ్యకపోవడం, స్థానికంగా అందుబాటులో ఉండకపోవడం షకీల్కు ప్రతికూలాంశంగా ఉన్నాయి. మైనార్టీ ఓట్లు కలిసి వచ్చే అంశం. కాంగ్రెస్ క్యాడర్బ లంగా ఉండటంతో సుదర్శన్రెడ్డి గట్టి పోటీస్తున్నారు. మైనారిటీలు ఈ దఫా తనకే మద్దతు ఇస్తారని కాంగ్రెస్ అభ్యర్థి పి.సుదర్శన్రెడ్డి భావిస్తున్నారు. రైతు రుణమాఫీ హామీ, భారాస వ్యతిరేక ఓటుపై నమ్మకంతో ఉన్నారు . భాజపా నుంచి రైస్ మిల్లర్ల సంఘం నాయకుడు వడ్డి మోహన్రెడ్డి బరిలో ఉన్నారు. పార్టీ మ్యానిఫెస్టో, మోదీ ఆకర్షణ పనిచేస్తాయని విశ్వసిస్తున్నారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామనే హామీతో ప్రజల్లోకి వెళ్తున్న బీజేపీ.. ఎంతమేర ప్రభావం చూపుతుందో చూడాల్సి ఉంది. ఇప్పటికే ప్రచారాన్ని ముమ్మరం చేసిన అన్ని పార్టీలు.. ప్రజలను ఆకర్షించే ప్రయత్నంలో ఉన్నాయి. భిన్నమైన తీర్పును ఇచ్చే అలవాటు ఉన్న నిజామాబాద్ ప్రజలు.. ఈసారి ఎటు మొగ్గు చూపుతారోననే ఉత్కంఠ నెలకొంది.





## హోరాహోరీ పోరులో నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్.. కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి మధ్య హోరాహోరీ పోరు నడుస్తోంది. బీజేపీ నుంచి కులాచారి దినేష్ పోటీ చేస్తున్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ ఇక్కడ హ్యాట్రిక్ విజయంపై దృాఎష్టి పెట్టారు. కాళేశ్వరం ద్వారా సాగునీరు.. వంతెనలు, రహదారుల నిర్మాణం, పోడు భూములకు పట్టాల పంపిణీని ప్రస్తావిస్తున్నారు. తాను ఆర్టీసీ ఛైర్మన్గా ఉన్న సమయంలోనే సంస్థ కార్మికులను ప్రభుత్వంలో విలీనం జరిగిందని చెబుతున్నారు. ఆయన కుమారుడు, దర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు జగన్ జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఏళ్లుగా ప్రజలు కోరుకుంటున్న చెక్డ్యాములు, వంతెనలు, రోడ్లు పూర్తి చెయ్యడం, మంచిప్ప రిజర్వాయర్ నిర్మాణ దశలో ఉండటం.. బాజిరెడ్డికి సానుకూలంశాలుగా ఉన్నాయి. కాంగ్రెస్ నుంచి భారాస మాజీ ఎమ్మెల్సీ ఆర్.భూపతిరెడ్డి బరిలో ఉన్నారు. రైతు రుణమాఫీలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ప్రచారంలో ఆరోపిస్తున్నారు. భాజపా అభ్యర్థి దినేశ్ కులాచారి యువత అండతో ప్రచారం సాగిస్తున్నారు.

# తండేల్ నా కెరీర్‌లో సెన్సేషనల్ అవుతుంది



తాతకు తగ్గ మనవడు.. తండ్రికి తగ్గ కొడుకు అక్కినేని నాగచైతన్య. అక్కినేని వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని, కథానాయకుడిగా తనకంటూ ఓ మార్క్ స్థాపించారు నాగచైతన్య. ప్రేమకథా చిత్రాలకు కేరాఫ్ అడ్రస్స్ అయ్యారు. యాక్షన్ సినిమాలూ చేశారు. కొత్త తరహా కథలకు ఎప్పుడూ పెద్ద పీట వేసే చైతూ.. ప్రస్తుతం వెబ్ సిరీస్ ప్రపంచంలోకి అడుగు పెట్టారు. ఆయన ప్రధాన పాత్ర పోషించిన 'దూత' డిసెంబర్1 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ కానుంది. మరోవైపు చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందనున్న భారీ ప్రాజెక్ట్ టైటిల్, ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. ఈ చిత్రానికి 'తండేల్' అనే పవర్ ఫుల్ టైటిల్ ఖరారు చేశారు. నవంబర్23 నాగచైతన్య తన పుట్టిన రోజు జరుపుకొంటున్నారు. ఈ సందర్భంగా ఆయన బర్త్ డే స్పెషల్స్ ఏమిటి? తన భవిష్యత్ ప్రాజెక్టులేమిటి? ఈ విషయాల్ని విలేకరులతో పంచుకొన్నారు. ఈ బర్త్ డే నాకు సమ్థింగ్ స్పెషల్. ఫ్రెండ్స్, ఫ్యామిలీతో టైమ్ స్పెండ్ చేద్దామనుకొంటున్నా. ఫ్యాన్స్కి కూడా సర్ప్రైజ్లు ఉన్నాయి. నేను చేసిన తొలి వెబ్ సిరీస్ దూత ట్రైలర్ విడుదల అవుతోంది. చందూ మొండేటి దర్శకత్వంలో రూపుదిద్దుకొంటున్న సినిమా టైటిల్ 'తండేల్' ఫస్ట్ లుక్ రిలీజ్ అయ్యింది. చందూతో ఓ స్పెషల్ ప్రాజెక్ట్ చేస్తున్నా. నేనే కాదు.. టీమ్ మొత్తం ఈ ప్రాజెక్ట్పై సూపర్ కాన్ఫిడెన్స్‌గా ఉన్నాం. ఆరేడు నెలలుగా ఈ సినిమాతోనే ట్రావెల్ చేస్తున్నా. శ్రీకాకుళంలోని కె.మత్స్యలేశం గ్రామానికి వెళ్లాం. అక్కడ పరిస్థితులని దగ్గరుండి అర్థం చేసుకున్నాం. వర్క్ షాప్లు కూడా నిర్వహించాం. అరవింద్ గారు కూడా ఈ ప్రాజెక్ట్‌ని గట్టిగా నమ్మారు. అన్ని విషయాల్లోనూ చాలా సపోర్ట్ చేస్తున్నారు. అరవింద్ గారు, బన్నీవాస్ గారు, టీం అంతా చాలా కేర్ తీసుకుంటున్నాం. చాలా గ్రౌండ్ వర్క్ చేస్తున్నాం. ఇది నా కెరీర్ లో బిగ్గెస్ట్ బడ్జెట్ సినిమా. చాలా పెద్ద కాన్వాస్, స్పాన్ వున్న కథ. ఈ సినిమా కోసం టీం అంతా చాలా ఎక్సయిటెడ్ గా ఎదురుచుస్తున్నాం. కథ రీత్యా కొంత భాగం ఇండియాలో కొంత భాగం పాకిస్తాన్ లో జరుగుతుంది. 'తండేల్' చిత్రం నా కెరీర్ లోనే సెన్సేషనల్ మూవీ అవుతుందని భావిస్తున్నాను.

యువ సామ్రాట్ నాగ చైతన్య, దర్శకుడు చందూ మొండేటిల క్రేజీ ప్రాజెక్ట్ నాగచైతన్య23 గీతా ఆర్ట్స్ బ్యానర్పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మాణంలో డిసెంబర్లో ప్రారంభం కానుంది. వెర్సటైల్ యాక్టర్ నాగ చైతన్య, కార్తికేయ 2తో పాన్ ఇండియా బ్లాక్బస్టర్ను అందించిన దర్శకుడు చందూ మొండేటి, అనేక హిట్స్ ని అందించిన ఇండియా లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ గీతా ఆర్ట్స్ కలసి చేస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటి. మునుపెన్నడూ చూడని అవతార్లో కనిపించనున్న నాగ చైతన్యకు నాగచైతన్య23 హయ్యెస్ట్ బడ్జెట్ మూవీ. రేపు నాగ చైతన్య పుట్టినరోజు జరుపుకోనున్నారు. అతని పుట్టినరోజుకు ఒక రోజు ముందు మేకర్స్ పెద్ద ట్రీట్ అందించారు. నాగచైతన్య23కు 'తండేల్' అనే పవర్ ఫుల్ టైటిల్ ని అనౌన్స్ చేసి ఫస్ట్ లుక్ పోస్టర్ ని లాంచ్ చేసారు మేకర్స్.'తండేల్' అంటే శక్తివంతమైన, ఆకర్షణీయమైన, ఏకాగ్రత అని అర్థం. ఒక వ్యక్తికి నిజమైన ప్యాషన్ వుంటే దాని కోసం ఏదైనా చేయగల సంకల్పం వుండటం. ఫస్ట్ లుక్ లో పొడవాటి జుట్టు, గడ్డంతో రగ్గడ్ లుక్ లో కనిపించారు. చేతిలో ఓర్తో పడవపై కూర్చున్న నాగ చైతన్య ఫస్టుక్ పోస్టర్లో కండలు తిరిగిన దేహంతో ఇంటెన్స్ లుక్ లో కనిపించారు. ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్ లానే ఆకట్టుకునేలా ఉంది. సినిమా ఇంకా సెట్స్పైకి వెళ్లనప్పటికీ, ఫస్ట్ లుక్ సినిమాపై చాలా ఆసక్తిని కలిగిస్తుంది.



## కోట బొమ్మాళి పీఎస్ పొలిటికల్ సెటైర్ కాదు

రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్లో తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం కోట బొమ్మాళి పీఎస్. శ్రీకాంత్, వరలక్ష్మి శరత్ కుమార్ కీలకపాత్రలు పోషించారు. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్పై బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. నవంబర్ 24న సినిమా విడుదలవుతున్న సందర్భంగా హీరో శ్రీకాంత్ మీడియా మిత్రులతో ముచ్చటించారు. ఇదొక డిఫరెంట్ కాన్సెప్ట్. ఎక్కడైనా పోలీసులు క్రిమినల్స్‌ని చేజ్ చేసి పట్టుకుంటారు. కానీ ఇందులో పోలీస్ చేజెస్ పోలీస్ కథ. పొలిటిషన్స్ పోలీసులను ఎలా వాడుకుంటారు? దానివల్ల పోలీసులకు ఎదురైన ఇబ్బందులు ఏమిటి అనేది మెయిన్ కాన్సెప్ట్. ఓటు బ్యాంకింగ్ కోసం కులాలను మతాలను రాజకీయ నాయకులు ఏ విధంగా వాడుకుంటారు అనేది ఇందులో స్పష్టంగా చూపించారు. సిస్టమ్ లో జరిగేది మాత్రమే చూపించారు.. కానీ పొలిటికల్ గా ఎలాంటి సెటైర్ ఉండదు. దర్శకుడు తేజ ఈ సబ్జెక్ట్‌ను బాగా డీల్ చేశాడు. తను కథ చెబుతున్నప్పుడే థ్రిల్ అయ్యాను. శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్ లో ఉంటుంది. స్టోరీ, స్క్రీన్ ప్లే చాలా ఎక్సైటింగ్ గా ఉంటుంది. సినిమా ఎక్కడ బోర్ కొట్టనివ్వదు.

## సౌండ్ పార్టీలో తండ్రీకొడుకుల కామెడీ



ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం-1గా రూపొందిన చిత్రం 'సౌండ్ పార్టీ'. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. జయ శంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అంచనాలు పెంచిన ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా ఈనెల 24న గ్రాండ్ గా థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా సన్నీ మీడియా మిత్రులతో ఇలా మాట్లాడారు. బిగ్ బాస్ తరువాత నేను చేసిన ప్రాజెక్టులో బెస్ట్ ప్రాజెక్టు సౌండ్ పార్టీ. ఈ సినిమా కోసం 100% ఎఫెక్ట్ పెట్టాను. తండ్రి కొడుకుల మధ్య ఉండే ఫ్రెండ్షిప్ బాండింగ్ ను ఫన్నీ వేలో చూపించాం. డబ్బులు కోసం ఫాదర్ అండ్ సన్ ఏం చేశారనేది.. ఏం చేయకూడదనేది ఇందులో చూపించాం. కంప్లీట్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ ఇది. ఇందులో బిట్ కాయిన్‌కు కూడా కీలకపాత్ర ఉంటుంది. ఈ సిని మాకు దర్శకుడు సంజయ్ నన్ను రిఫర్ చేశారు. నిర్మాతలు కొత్త వారైనా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మిం చారు. సంజయ్ స్క్రిప్ట్ ఏదైతే రాశారో అదే తెరపై వచ్చేలా తీశాడు. సినిమాలో పెద్ద సర్ప్రైజ్ కూడా ఉంటుంది. జయశంకర్ గారు ప్రెజెంటర్‌గా ఈ సినిమాకు చాలా హెల్ప్ చేశారు. హ్రితిక శ్రీనివాస్ .. ఆమనిగారి మేనకోడలు అని నాకు షూటింగ్ టైంలో తెలియదు. కుబేర్ కుమార్ గా ఆయన నటన ఆకట్టుకుంటుంది. చిన్న చిన్న పంచులతో నేచురల్ కామెడీ బాగా పండింది. గతంలో చేసిన తప్పులను చేయకుండా జాగ్రత్తగా ఈ చిత్రాన్ని పూర్తి చేశాను.



## ప్లాంట్ మ్యాన్ ట్రైలర్

కాలింగ్ బెల్, రాక్షసి వంటి హారర్ మూవీస్‌తో ఆడియన్స్‌ని థ్రిల్ చేసిన డైరెక్టర్ పన్నా రాయల్ ఇప్పుడు నిర్మాతగా మారి డి.ఎం. యూనివర్సల్ స్టూడియోస్ పతాకంపై ప్లాంట్ మ్యాన్ అనే ఒక విభిన్న చిత్రాన్ని ప్రేక్షకులకు అందిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల విడుదలైన ఈ సినిమా ఫస్ట్‌లుక్, లిరికల్ సాంగ్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫుల్లెంగ్‌తో కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రాన్ని డిసెంబర్‌లో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ నేపథ్యంలోనే ఈ సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. మంచి డైలాగ్స్, మంచి కామెడీ సిట్యుయేషన్స్‌తో ఆద్యంతం ప్రేక్షకుల్ని నవ్వించడమే ధ్యేయంగా ఈ సినిమా రూపొందిందని ట్రైలర్ చూస్తేనే అర్థమవుతోంది. ఈ మధ్య కాలంలో ఫుల్లెంగ్‌తో కామెడీ సినిమాలు చాలా తక్కువయ్యాయి. ఆ లోటును ప్లాంట్ మ్యాన్ తీరుస్తుందని మేకర్స్ ఎంతో కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు. డైరెక్టర్ పన్నా రాయల్.. డి.ఎం. యూనివర్సల్ స్టూడియోస్ సంస్థను స్థాపించి కొత్తవారిని ప్రోత్సహించాలని, కొత్తవారికి అవకాశాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. దాని ప్రకారమే ప్లాంట్ మ్యాన్ అనే సినిమాను నిర్మిస్తూ కె.సంతోష్ బాబును దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. పన్నా రాయల్ దర్శకత్వ పర్యవేక్షణలో ఈ సినిమా రూపొందుతోంది.

## కెప్టెన్ మిల్లర్ నుంచి పవర్ ప్యాక్డ్ ఫస్ట్ సింగిల్



నేషనల్ అవార్డ్ విన్నర్, సూపర్ స్టార్ ధనుష్ మోస్ట్ అవైటెడ్ పీరియడ్ ఫిల్మ్ 'కెప్టెన్ మిల్లర్'. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ధనుష్ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రం. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ నేషనల్ వైడ్ గా ట్రెండ్ అయ్యింది. తాజాగా 'కెప్టెన్ మిల్లర్' ఫస్ట్ సింగిల్ కిల్లర్ కిల్లర్ పాటని విడుదల చేసిన మేకర్స్ గ్రాండ్ గా మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. స్టార్ కంపోజర్ జివి ప్రకాష్ ఈ పాట కోసం పవర్ ప్యాక్డ్ నెంబర్ ని స్కోర్ చేశారు. రాకేందుమౌళి రాసిన లిరిక్స్ పవర్ ఫుల్ గా వున్నాయి. సింగర్ హేమచంద్రతో కలసి హీరో ధనుష్ స్వయంగా ఈ పాటని హై ఎనర్జీ వోకల్స్ తో ఆలపించారు. ఈ పాటలో చూపించిన విజువల్స్ ఎక్స్ ట్రార్డినరీ గా వున్నాయి.

## మోహన్ బాబు 48 ఏళ్ల నట ప్రస్థానం



విలక్షణ నటుడు, కలెక్షన్ కింగ్, నట ప్రపూర్ణ మోహన్ బాబు సినిమా రంగంలోకి వచ్చి 48 ఏళ్లు అవుతోంది. నటుడిగా ఆయన ఈ 48 ఏళ్లలో ఎన్నెన్నో రికార్డులు నెల కొల్పారు. ఎన్నో అవార్డులను అందుకున్నారు. తన నటనతో తెలుగు ప్రేక్షకులపై చెరగని ముద్రను వేశారు. ఆయన తన సినీ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను, ఎత్తుపల్లాలను చూశారు. ఈ 48 ఏళ్ల నట జీవితంలో..కెరీర్ ఆరంభంలో అడ్డంకులు.. భక్తవత్సలం నాయుడు కాస్త తెలుగు ఇండస్ట్రీలోకి వచ్చి మోహన్ బాబుగా మారారు. 70వ దశకంలో ఆయన నట ప్రస్థానం మొదలైంది. ఆరంభంలో అందరికీ ఎదురైనట్టుగానే ఎన్నో అవమానాలు, ఎన్నో కష్టాలు, సవాళ్లు ఎదురయ్యాయి. ఆయన అకుంఠిత భావం, కష్టపడే తత్త్వం, అంకిత భావంతో కష్టపడి ఎదిగారు. ఆయన నాడు వేసిన పునాదులపై మంచు వారి ఘనత చెక్కు చెదరని భవనంలా నిలబడింది. నటుడిగా ఎదిగిన తీరు.. మోహన్ బాబు తనదైన రీతో డైలాగ్స్ చెప్పడం, విలక్షణంగా నటించడం, నవ్వించడం, ఏడిపించడం, విలనిజంలో కొత్తదనం చూపించడంతో అతి కొద్ది కాలంలోనే తెలుగులో స్టార్గా ఎదిగారు. ప్రేక్షకుల గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. పాత్రలకు ప్రాణం పోయడంలో ఆయన స్పెషలిస్ట్. ఆయన చేసిన కారెక్టర్లు తెలుగు వారి మదిలో ఎప్పటికీ శాశ్వతంగా నిలిచిపోతాయి.

## రొమాంటిక్ లుక్‌లో షారూక్ ఖాన్



బాలీవుడ్ కింగ్ ఖాన్ షారూక్ ఖాన్, సక్సెస్ఫుల్ డైరెక్టర్ రాజ్కుమార్ హిరాణి కాంబినేషన్లో రూపొందుతోన్న చిత్రం డంకీ. డంకీ డ్రాప్ 2 - లుట్ పుట్ గయా, అంటూ తొలి పాటగా హృదయానికి హత్తుకునే రొమాంటిక్ సాంగ్ను మేకర్స్ మేకర్స్ విడుదల చేశారు. ఈ ప్రపంచం ఏమనుకున్నా పర్లేదని హర్డీకి అండగా మను నిలబడుతుంది. ఆ సమయంలో హర్డీ, మనుల ప్రేమ ప్రయాణాన్ని ఈ పాట తెలియజేసేలా ఉంది. మను పట్ల తన మనసులోని భావనను హర్డీ పాట రూపంలో తెలియజేస్తున్నాడు.
ఈ మెలోడీ పాటకు ప్రీతమ్ అద్భుతమైన సంగీతాన్ని అందించగా, అర్జిత్ సింగ్ వినసొంపైన గాత్రంతో పాటకు ప్రాణం పోశారు. స్వానంద్ కిర్కిరే, ఐ.పి.సింగ్ ఈ పాటకు సాహిత్యాన్ని అందించారు. ట్యూన్కు తగ్గట్టు గణేష్ ఆచార్య చక్కటి డాన్స్ మూమెంట్స్ను కంపోజ్ చేశారు. దీంతో పాటలోని రొమాంటిక్ ఫీల్కి అదనపు హంగు తోడైనట్లు అనిపిస్తుంది.

## భారీ సెట్‌లో ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్



టాలెంటెడ్ యాక్టర్ నితిన్, బ్యూటీ డాల్ శ్రీలీల హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్ ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్. రైటర్ - డైరెక్టర్ వక్కంతం వంశీ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం శంషాబాద్‌లో వేసిన భారీ సెట్లో 300కి పైగా ఫారిన్ డాన్సర్స్‌తో జానీ మాస్టర్ కొరియో గ్రఫీలో పక్కా మాస్ సాంగ్‌ను హీరో నితిన్, శ్రీలీలపై చిత్రీకరిస్తుండటం విశేషం. ఈ పాట చిత్రీకరణతో ఎంటైర్ షూటింగ్ పూర్తవుతుంది. మరో వైపు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు సైతం శరవేగంగా జరుగుతున్నాయి. ఎక్స్‌ట్రాఆర్డినరీ మ్యాన్ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 8న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి డేంజర్ పిల్ల..., బ్రష్ వేస్కో.. సాంగ్స్ విడుదలై ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్‌ను రాబట్టుకున్నాయి. అలాగే రీసెంట్‌గా విడుదలైన టీజర్ సైతం అమేజింగ్‌గా ఉందంటూ అప్రిషియేషన్స్ అందుకుంది. మూవీలో యూనిక్‌గా ఉన్న నితిన్ క్యారక్టరైజేషన్, మూవీ కాన్సెప్ట్ అందరినీ ఆకట్టుకోనుంది.

## స్టార్ స్పోర్ట్స్ ఇండియా కి హర్ సాన్స్ మే కబడ్డీని ప్రారంభించింది






నందమూరి బాలకృష్ణ, కిచ్చా సుదీప్ మరియు టైగర్ ష్రాఫ్ అభిమానులకు మైలురాయి సీజన్ ను అందించడానికి అతిపెద్ద 'బ్యాటిల్ ఆఫ్ బ్రెత్' ద్వారా కలిసి మీ ముందుకు వచ్చారు. భారతదేశం యొక్క అత్యంత ఎలక్ట్రిఫైయింగ్ లీగ్, ప్రో కబడ్డీ లీగ్ కు కౌంట్డౌన్ ప్రారంభమైంది, లీగ్ యొక్క అధికారిక ప్రసార సంస్థ అయిన స్టార్ స్పోర్ట్స్ నెట్వర్క్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ల్యాండ్మార్క్ సీజన్ 10 రాకను తెలియజేసేందుకు రివేటింగ్ ప్రచారాన్ని ప్రారంభించింది. 'ఇండియా కి హర్ సాన్స్ మే కబడ్డీ' పేరుతో ప్రచార చిత్రం, కబడ్డీ క్రీడపై యాజమాన్యం మరియు వారి స్థానిక జట్లకు అభిమానుల హృదయాలలో ఉత్సాహాన్ని ఉప్పొంగించడానికి కృషి చేస్తుంది. ఇది కబడ్డీ అభిరుచి యొక్క సాధారణ బ్యానర్ క్రింద దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులను ఏకం చేస్తుంది. వీక్షకులు మరియు అభిమానులు డిసెంబరు 2 నుండి ప్రారంభమయ్యే భావోద్వేగంతో కూడిన ప్రదర్శనను ఆశించవచ్చు, ప్రతి రోజు రాత్రి 8 (ఐఎస్టి) నుండి యాక్షన్-ప్యాక్డ్ సాయంత్రం ఉంటుంది. పికెఎల్ యొక్క 10వ సీజన్ కోసం స్టార్ స్పోర్ట్స్ ప్రచారంలో బాలీవుడ్, టాలీవుడ్ మరియు శాండల్వుడ్లకు చెందిన త్రయం తారలను మీ ముందుకు తీసుకొస్తుంది, ఇది వెండితెర గ్లామర్ యొక్క సామరస్య సమ్మేళనం మరియు భారతదేశం యొక్క ప్రతిష్టాత్మకమైన క్రీడ యొక్క పటిష్టతను సూచిస్తుంది.

## ఇంత వరకు అలాంటి క్లైమాక్స్ చూసి ఉండరు



తేజ్ బొమ్మదేవర, రిషికి లొక్రే జంటగా నటించిన సినిమా మాధవే మధుసూదన. ఈ చిత్రాన్ని సాయి రత్న క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తూ దర్శకత్వం వహించారు బొమ్మదేవర రామచంద్ర రావు. ఈ మూవీని బొమ్మదేవర శ్రీదేవి సమర్పిస్తున్నారు. ఈ నెల 24 మాధవే మధుసూదన సినిమా థియేటర్స్ ద్వారా గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. ఈ సందర్భంగా హీరో తేజ్ బొమ్మదేవర మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన సంగతులివే.. బీబీఏ కంప్లీట్ చేశాను. విదేశాలకు వెళ్లి ఎంబీఏ చేద్దామని అనుకున్నా. కానీ కరోనా వల్ల అంతా తారుమారైంది. ఆ టైంలోనే మా నాన్న ఈ కథను రెడీ చేసుకున్నారు. ఆయనతో పాటు నేను కూడా ట్రావెల్ చేశాను. ఎంతో మంది వద్దకు వెళ్లి కథ చెప్పాం. కానీ సెట్ అవ్వలేదు. చివరకు మా నాన్న నన్నే అడిగారు. నటనలో శిక్షణ తీసుకుని ఇందులో హీరోగా నటించాను. కెమెరామెన్ కూడా మాకు బంధువే. ఆయన ఎన్నో సలహాలు ఇచ్చారు. ఆయన ఇచ్చిన సలహాలు, సూచనలు నాకు ఎంతో ఉపయోగపడ్డాయి. ప్రీ క్లైమాక్స్ షూట్ కోసం చాలా ప్రిపేర్ అయ్యాను. ఆ సీన్ చేసిన తరువాత నాకు చాలా కాన్ఫిడెన్స్ పెరిగింది. మహేష్ బాబు గారంటే నాకు చాలా ఇష్టం. ఆయన ఇంటెన్స్ యాక్టింగ్ అంటే నాకు విపరీతంగా ఇష్టం. నాగార్జున గారంటే మాకు గౌరవం. వారి వల్లే మేం ఈ స్థాయిలో ఉన్నాం. తెలుగులో ఇది కొత్త జానర్లా అనిపిస్తుంది. క్లైమాక్స్ అందరినీ టచ్ చేస్తుంది. ఇంత వరకు అలాంటి క్లైమాక్స్ చూసి ఉండరు. లవ్, థ్రిల్, కామెడీ ఇలా అన్ని అంశాలను జోడించి తెరకెక్కించిన చిత్రమిది.

## డైనమిక్ స్టార్ విష్ణు మంచు బర్త్ డే స్పెషల్



డైనమిక్ స్టార్ విష్ణు మంచు విభిన్న చిత్రాలకు, ప్రయోగాలకు కేరాఫ్ అడ్రస్గా ఉంటారు. కెరీర్ ప్రారంభం నుంచి కూడా ఆయన కొత్త కథలకు ప్రాధాన్యతనిస్తూ వచ్చారు. ఆయన ఖాతాలో ఢీ, దేనికైనా రెడీ వంటి హాస్యభరిత చిత్రాలున్నాయి. మాస్ కమర్షియల్ యాక్షన్ చిత్రాల్లోనూ విష్ణు మెప్పించారు. ప్రస్తుతం ఆయన కన్నప్ప అంటూ పాన్ ఇండియా వైడ్గా సందడి చేసేందుకు సిద్ధం అవుతున్నారు. ప్రస్తుతం కన్నప్ప షూటింగ్ న్యూజిలాండ్లో జరుగుతోంది. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాను భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. డ్రీమ్ ప్రాజెక్ట్ కావడంతో ఈ కన్నప్ప సినిమాను విష్ణు మంచు ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేస్తున్నారు. ఇక అన్ని ఇండస్ట్రీల నుంచి సూపర్ స్టార్లు కన్నప్ప చిత్రంలో నటిస్తుండటంతో భారీగా క్రేజ్ నెలకొంది.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**